ప్రజాశక్తి

Vol. 2, no. 7

(Feb. 24, 1943)

బెజవాడ, 1943

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 7

(Feb. 24, 1943)

Bejavāḍa, 1943

Record no. 683

8 పేజీలు :0-1-6

PRAJASAKTI

Regd. No. M. 4486.

:: సంపాదకవర్గం ::
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
మాకినేని బసవపున్నయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీకాఖ
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 2 | బుధవారం 24-2-43 బెజవాడ | సంచిక 7

★ మనరాజకీయాలు

ఆగస్టు 9 తేదీన, ప్రభుత్వం కాంగ్రెసు నాయకులను అరెస్టు చేసిన వెంటనే, భారత కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో ఈవిధంగా ప్రకటించింది: "ప్రభుత్వం తన చర్యలద్వారా దేశాన్ని రెచ్చగొట్టింది. ప్రజలలో గల సహజమైన కోపాగ్నిని పట్టి తిక్కారానికి, దౌర్జన్యానికి సంకల్పం ఆ సేవంతో ప్రజాశక్తిని, ప్రజా ఐక్యతనూ ధ్వంసం చేయడానికి ప్రభుత్వం పూనుకుంది." "కమ్యూనిస్టులం ప్రభుత్వ ఎత్తును పాగనివ్వకుండా చేయాలి. నిరంకుశాధికారుల వ్యూహంలో పడకుండా ప్రజలను కాపాడాలి. అనాలోచితంగా, ఆవేశపరవశులై అరాజక చర్యలకు లోనుగాకుండా చేయాలి." అని పార్టీ పాలసీని స్పష్టపరచింది.

ఆగస్టు 12

ఆగస్టు 12వ తేదీన గాంధీజీ ప్రభుత్వానికి వ్రాసిన లేఖలో "ప్రభుత్వం అకస్మికంగా దెబ్బ గొట్టడం మాత్రే, కాంగ్రెసు జాగ్రత్తతో క్రమంగా ఉద్యమం నైన ప్రారంభించాని. ప్రపంచాభిప్రాయం కాంగ్రెసుకు అనుకూలంగా మారుతూందని భయపడినట్లు కన్పడుతూంది" అని స్పష్టపరిచాడు. కాంగ్రెసుపై వచ్చిన ఆరోపణలు అబద్ధం చెబుతూ, "ఏ దశలోనూ కాంగ్రెసు కార్యక్రమంలో దౌర్జన్యానికి తావు లేదని గాంధీజీ అభిప్రాయపడ్డాడు. "ప్రభుత్వానికి కాంగ్రెసు మహాసభ తీర్మానం ద్వారా ముస్లిం లీగునే జాతీయ ప్రభుత్వ నిర్మాణానికి కోరమనీ, కాంగ్రెసు దానిని బలపరచడానికి సిద్ధమనీ" తేటతెల్లం చేశాడు. కాంగ్రెసు మితవాద నాయకులవలన, ఫాసిజానికి వ్యతిరేకంగా నిలబడుతుందని స్పష్టపరిచాడు.

సెప్టెంబరు 23 తేదీన వ్రాసిన లేఖలో గాంధీజీ "దౌర్జన్యాన్ని", "విధ్వంసక చర్యలను" ఖండించాడు. అందుకు కాంగ్రెసుకు బాధ్యతలేదనీ, అకస్మికంగా నాయకులను అరెస్టుచేసి, ప్రజలను రెచ్చగొట్టిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రకటించాడు. ప్రభుత్వం కాంగ్రెసు నాయకులను విడుదలచేసి, పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోరాడు.

ఇంత స్పష్టంగా, సందేహాలకు తావులేకుండా వ్రాసిన గాంధీజీ లేఖలను వైస్రాయి దాచాడు. ప్రపంచానికి యీ లేఖలనుగురించి ఉపవాసం ప్రారంభించే వరకు ఏమీ తెలియనే తెలియదు. పైగా అక్టోబరు 8వ తేదీన, అమెరీ కామన్సు సభలో యిలా ప్రకటించాడు: "కాంగ్రెసు అక్రమ, తిరుగుబాటు పద్ధతుల ద్వారా దేశంమీద అధికారం చెలాయించాలనే ఆశయం వదులుకొని మనతోనూ, తమ సోదర దేశస్థులతోనూ రాజీపడడానికి అంగీకరిస్తే తప్ప, ప్రభుత్వం కాంగ్రెసుతో రాయబారాలు సాగించాలనే సమస్యే ఉదయించదు."

ఆగస్టు 12, సెప్టెంబరు 23, తేదీల లేఖలలో గాంధీజీ యీ విషయాలను స్పష్టపరిచాడు. కాని అమెరీ, లిన్‌లిత్గోలు యీ లేఖలను పాతిపెట్టి, కాంగ్రెసుపై నిందలను ప్రచారంచేశారు. అమెరీ పార్లమెంటులో ప్రతి ఉపన్యాసంలోనూ, "కాంగ్రెసు నాయకులకు పైగల వార్తాపత్రికలు అందజేయబడుతూనే వున్నాయి. కాని, విధ్వంసక చర్యలను, అరాచకాన్ని ఖండించలేదని" అబద్ధాలు చెబుతూనే వచ్చాడు.

నిజం నిలకడమీద తేలింది!

నిరంకుశాధికారుల దగా బయటపడింది

కామ్రేడ్
మద్దుకూరి చంద్రశేఖరరావు

చైనాలో జపాను దురాక్రమణకు గుటకలు మ్రింగుతూ, ఇండియాలో బ్రిటను పాలసీతో సరిపోల్చి ఒకప్పుడు అమెరీ జపాను పద్ధతులను ఆమోదించాడు. ఫాసిస్టు అనుకూలుడైన యితడు గాంధీజీ లేఖలనుదాచి భారత దేశంలోని సంఘటనలను వ్రేలుబెట్టిచూపుతూ, కాంగ్రెసు ఫాసిజానికి అనుకూలమని దుష్ప్రచారం చేశాడు.

నేటికి యీ మోసం ప్రపంచ ప్రజలందరకు స్పష్టమయింది.

రాజాజీకి అనుమతి నిరాకరణ

గాంధీజీ లేఖలలో విధ్వంసక చర్యలకు, హింసకు వ్యతిరేకత స్పష్టంగావుంది. ముస్లింలీగ్‌తో సహా భారత ప్రజలందరకు అధికారం కావాలని కాంగ్రెసు కోరుతూందని వివరించబడింది. జిన్నాతో సంప్రదించాక రాజాజీ, కాంగ్రెసు - లీగ్ ఐక్యత కొరకు కృషి చేయడానికి, గాంధీజీని కలుసుకోడానికి అనుమతి అడిగాడు. కాని, గాంధీజీ లేఖలను తనజేబులో ఉంచుకునే వైస్రాయి అనుమతి నిరాకరించాడు. పైగావిధ్వంసక చర్యలను, అరాజకాన్ని బలపరచడం కాంగ్రెసు మానుకొంటేనేగాని గాంధీజీని కలుసుకోడానికి ఎవ్వరికీ అనుమతి యివ్వబడదన్నారు.

అక్టోబరు 8వ తేదీన అమెరీ పార్లమెంటులో "కాంగ్రెసు సర్వాధికారం తనకే కావాలంటూందనీ," "కాంగ్రెసుతో పరిష్కారాన్ని ముస్లిములు వ్యతిరేకించుతారనీ" అబద్ధాలు తిరిగి వల్లించాడు. లిన్‌లిత్గో, తాను మాటాడినపుడల్లా, ఒకవైపున తాను భారతీయులలో ఐక్యతను కోరుతున్నానని దబ్బావాయించు కొంటు న్నాడు. మరొక వైపున కాంగ్రెసు - లీగ్ ఐక్యత పొసగకుండా చేయడానికి, హిందూమహాసభను దువ్వడానికి కలకత్తా ఉపన్యాసంలో అఖండ హిందూస్థాన్ వినాదాన్ని దీవించాడు.

నిర్మాణాత్మకమైన సూచనలు

డిశెంబరు 11 నుంచి ఫిబ్రవరి 9 వరకు వ్రాసిన లేఖలలో కూడా, గాంధీజీ విధ్వంసక చర్యలకు, అరాజకానికి, వ్యతిరేకతను స్పష్టంగా తెలిపాడు. లీగ్‌తో రాజీకి, ప్రతిష్టంభన తొలగించడానికి సూచనలిచ్చాడు. జనవరి 13 లేఖలో "ప్రతిష్టంభన తొలగించడానికి ఆచరణయోగ్యమైన సూచన లివ్వాలంటే, నన్నువర్కింగు కమిటీ సభ్యులతో కలసికోనివ్వండి" అని వ్రాశాడు. కాని ఫిబ్రవరి 10వ తేదీ వెలువడిన ప్రభుత్వ ప్రకటనలో యీ సంగతే ఉదహరించలేదు. పైగా వైస్రాయి గాంధీజీ ఉపవాసాన్ని "రాజకీయ యింద్రజాల" మని నిందించాడు.

ఇంతచక్కగా గాంధీజీ స్పష్టపరచాక, ప్రభుత్వం గాంధీజీని విడుదలచేయ నిరాకరించడ మెందుకు? కాంగ్రెసునాయకులను విడుదలచేస్తే అరాచకం, విధ్వంసక చర్యలు, వృద్ధిచెందుతా యనడం శుద్ధ అబద్ధం. పైగా నిరాకరించడం ద్వారానే, విధ్వంసకచర్యలు పూర్ణంగా ఆగిపోవడానికి అభ్యంతరాలు కల్పించుతోంది.

ఎలిగాకి ప్రభుత్వం

ఈ వినాశకరమైన పాలసీవల్ల ప్రభుత్వం ప్రజలందరకు దూరమయింది. నేడు దేశంలో ఏ ఒక్కపార్టీ దానిని బలపరచడంలేదు. నాయకులను అరెస్టుచేసినపుడు ప్రభుత్వం తమ కార్యనిర్వాహకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించిందని గుటకలు మ్రింగింది. నేడో మరి! ప్రభుత్వసభ్యులే. (అనే, సర్కారు, మోడీగార్లు) రాజీనామాలు యిచ్చారు.

ఆసేతుహిమాచల పర్యంతం, దేశంలో అన్ని వైపుల నుండి, గాంధీజీ విడుదలను కోరుతూ వైస్రాయికి టెలిగ్రాములు కురిపించుతున్నారు. వర్తకసంస్థలు, రైతు సంఘాలు, కార్మికసంఘాలు, అజాద్ ముస్లింబోర్డు, క్రిస్టియన్ సంఘాలు, మితవాద నాయకులు, వేయేల భారతప్రజలందరూ గాంధీజీ విడుదలను కోరుతున్నారు లక్షలకొలది ప్రజల సంతకాలు, వేలకొలది టెలిగ్రాములు వైస్రాయికి, పంపబడుతున్నాయి. ఢిల్లీలో జరిగిన నాయకులసభ ప్రజాభిప్రాయాన్ని తెలియజేసింది. ప్రబలమవుతున్న ప్రజల యీ కోర్కెను నిరాకరించడానికి ప్రభుత్వానికి గుండె క్కడిది?

ఆత్మవిశ్వాసంతో, ప్రజాఐక్యతతో, పనిచేస్తే ప్రజాభీష్టం నెరవేరి తీరుతుంది. ముస్లింజాతుల స్వయం నిర్ణయ హక్కు న్యాయమైనదిగా కాంగ్రెసువాదులు క్రమంగా గ్రహించుతున్నారు. అనగా లీగ్-కాంగ్రెస్ ఐక్యతకు, జాతీయైక్యతకు అవకాశాలు వృద్ధి అవుతున్నాయి.

సావర్కారు పుడక

ప్రజలందరూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుంటే, వినాయక సావర్కార్, ఉపవాసం కాంగ్రెసు - లీగు ఐక్యతకు ఎచట దారితీస్తుందో అని భయపడుతున్నాడు. ప్రభుత్వ మెళాగూ వినదు అని ప్రజలలో నిస్పృహ వ్యాపింపజేస్తున్నాడు. గాంధీజీనే ఉపవాసం మానమని బ్రతిమాలండని హెచ్చరించుతున్నాడు. ఈ మత తత్వవాది ముస్లింజాతులకు స్వయం నిర్ణయ హక్కు ఎచట అంగీకరించ బడుతుందో అనే భయంతో ఓటమి తత్వాన్ని బోధించుతున్నాడు.

బ్రిటనులోని సామ్రాజ్యవాద పత్రికలు తమ యజమానులను ఆదుకోవడానికి సంసిద్ధమయ్యాయి. కన్సర్వేటివు పత్రికలు అబద్ధాలను వల్లించుతున్నాయి. డెయిలీ టెలిగ్రాఫ్ గాంధీజీ విడుదల మరింత విధ్వంసక చర్యలకు దారి తీస్తుందని వ్రాసింది. టైమ్సుపత్రిక ప్రభుత్వ సభ్యుల రాజీనామా హిందువుల ఒత్తిడివల్ల జరిగిందనీ, పెట్టుబడిదారుల ఒత్తిడివల్ల మోడీ రాజీనామా యిచ్చాడని వ్రాసింది. మొన్నటివరకు భారతీయ ప్రముఖులే ప్రభుత్వ శాఖలను నడుపుతున్నారని దబ్బా వాయించిన సామ్రాజ్యవాదులకు రాజీనామా యివ్వగానే వీరు ఎందుకూ పనికిరానివా రయ్యారు.

నిజం దాగదు

రాయిటర్ వార్తలకు ఎంత రంగుపూసినా ప్రపంచ ప్రజలు క్రమంగా నిజం తెలిసికొంటున్నారు. న్యూ స్టేట్స్‌మన్ పత్రిక ప్రమాదాన్ని గుర్తించి, కాంగ్రెసుతో రాయబారాలు సాగించాలని వ్రాసింది. ఇండియన్ కన్సిలియేషన్ గ్రూపువారు గాంధీజీకి వర్కింగు కమిటీతో కలసికొనే అవకాశమివ్వాలని ప్రకటించారు.

లండను కాన్వేహాలులో జరిగిన సభలో ప్రొఫెసర్ ప్రభృతి హారిజన్ కన్య, కృష్ణమీనన్, డాక్టర్ గెస్టు, పోరెన్సేన్, వగైరా ప్రముఖులు ఉపన్యసించారు. గాంధీజీని వెంటనే విడుదల చెయ్యాలనీ, భారత నాయకులతో రాయబారాలు సాగించి ప్రతిష్టంభన తొలగించాలనీ తీర్మానించబడింది. పార్లమెంటు లేబరు సభ్యులు గాంధీజీని విడుదలచేసి, భారత సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రకటించారు. దీనిపై పార్లమెంటులో చర్చకు ప్రయత్నాలు చేస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వ వినాశకర పాలసీ ప్రజలకు బట్టబయలుచేస్తూ, అమెరీ, లిన్‌లిత్గోలను పదభ్రష్టులను చేయాలని ప్రచారం చేస్తూంది. లండనులోని భారతీయులు రూజువెల్టుకు, స్టాలిన్‌కు, భారత సమస్య పరిష్కారానికి తోడ్పడాలని కోరుతూ టెలిగ్రాములు పంపారు. ప్రధానమంత్రి వద్దకు అసమ్మతి ప్రదర్శనం జరపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

దక్షిణాఫ్రికా భారతీయులు గాంధీజీని విడుదల చేయాలని బ్రిటిషు ప్రభుత్వానికి తంతినిచ్చారు. మార్షల్ స్మట్సును యిందుకు కృషి చేయాలని కోరారు.

అ మె రి కా

మొదటిలో అమెరికన్ మితవాద పత్రికలు బ్రిటిష్ ప్రభుత్వ ప్రచారాన్ని సాగించాయి. కాని, క్రమంగా ప్రజలు నిజం తెలుసుకుంటున్నారు. విలియం షిరర్ అనే రేడియో వ్యాఖ్యాత "భారత దేశం వంటిదానిని అణచిపెట్టడం సాధ్యంకాదు. అమెరికన్ ప్రజలు భారతదేశం విషయమై శ్రద్ధపుచ్చుకోవడం న్యాయమైనదే. ఏమంటే భారత సమస్య ఒక్క బ్రిటనుకు సంబంధించింది మాత్రమేగాదు" అని చెప్పాడు.

అమెరికాలోని ఇండియాలీగ్ సభ్యులు గాంధీజీ విడుదల కోరుతూ చర్చిల్‌కూ, వైస్రాయికి టెలిగ్రాం లిచ్చారు.

ఈ విధంగా ప్రపంచ ప్రజలంతా గాంధీజీ విడుదలను కోరుతున్నారు. బ్రిటిషు సామ్రాజ్యవాదులు కాంగ్రెసు ఫాసిస్టుల కనుకూలమని చేసిన దుష్ప్రచారంలోని దగా బట్టబయలయింది. ఫాసిజాన్ని ఎదిరించడానికి, జయించడానికి భారత సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. గాంధీజీ విడుదల అట్టి పరిష్కారానికి మొదటిమెట్టుగా ప్రపంచమంతా అభిలషించుతూంది. ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని భారత ప్రజాభీష్టాన్ని సామ్రాజ్యవాదులు త్రోసివేయగలరా? అనేదే నేటి సమస్య.

ప్రజాశక్తి

24-2-1943 బుధవారం

ప్రజాభీష్టం జయించితీరుతుంది.

గాంధీజీ ఉపవాసం ప్రారంభించి పదిరోజులు దాటిపోయింది. ప్రభుత్వప్రకటన ప్రకారమే మహాత్ముని స్థితిచాల ప్రమాదకరంగావుంది. కాని, నిరంకుశాధికారులు తమ మొండి [illegible] కూర్చున్నారు.

భారత ప్రజలు ఐక్యకంఠంతో గాంధీజీ విడుదలను కోరుతున్నారు. దేశం నలుమూలలనుంచీ ప్రభుత్వ పాలసీయెడల [illegible] వెలువడుతూంది. కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం [illegible] నడుస్తున్న విద్యార్థులు, కార్మికులు, మహాత్ముని [illegible] చేస్తున్నారు. వివిధ కార్మికసంఘాలు, రాజకీయపార్టీలు, అదేకోరుతున్నాయి. బెంగాలు శాసనసభలో, ముస్లింలీగు సభ్యులతో సహా ప్రజాప్రతినిధులందరూ మహాత్ముని విడుదలచెయ్యాలనే తీర్మానాన్ని బలపరచారు. కేంద్రశాసనసభలోని వివిధపార్టీల ప్రతినిధుల ఉపన్యాసాలు జాతీయైక్యత సాధ్యమన్నేలా స్పష్టపరచాయి.

ఢిల్లీలో 19 వ తేదీన సమావేశమైన మహాసభలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. రాజాజీ, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి ఎన్. ఎం. జోషీ, కాట్జ్, [illegible], వర్తక సంఘాధ్యక్షుడైన మెహతా, తేజ్ బహదూర్ సప్రూ, [illegible] సింగ్, కుంజ్రూ, వగైరా లిబరల్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ముస్లింలీగ్ అధ్యక్షుడు సభకు ఆహ్వానాన్ని అంగీకరించకపోయినా, సభ పరిష్కారమార్గాన్ని సూచిస్తుందనే ఆశను వెల్లడించాడు. కాని, జిన్నా సభకు వెళ్ళక, నిరంకుశాధికారులను, కాంగ్రెసు - లీగ్ ఐకమత్యంతో, ఎదురించే అవ[illegible]విడిచాడు. ఎప్పటి ధోరణిలోనే అతడు, లీగ్‌తో [illegible] లేకుండా ప్రభుత్వంతో సంధికి ప్రయత్నమే ఉపవాస[illegible]. కాని యిది నిజంకాదు. జిన్నా గాంధీ విడుదలను [illegible] ముస్లింలీగ్ కోరే స్వయంనిర్ణయహక్కును [illegible] సంపాదించగలిగేవాడు. ఆ విధంగా చేయక, ప్రతి[illegible] తొలగించే అవకాశాన్ని చేయి జారవిడిచాడు.

కాని, బెంగాల్ ముస్లింలీగ్‌నాయకులు విడుదలతీర్మానాన్ని బలపరచడం, అల్లాబక్స్, గఫ్ఫార్, వగైరా ముస్లింనాయకులు [illegible] తీర్మానాన్ని బలపరచడం, అనంతపురం వగైరా స్థానిక ముస్లింలీగ్ నాయకులు, జిన్నాకు, గాంధీజీ విడుదలను బలపరచమనీ, వైస్రాయికి, విడుదలచేయమనీ: టెలిగ్రాము లివ్వడం ముస్లిం ప్రజా అభిప్రాయం ఏవైపు మొగ్గుతూందో తెలియపరుస్తూంది. నిరంకుశాధికారులు, ముస్లింలీగ్ గాంధీజీ విడుదలను వ్యతిరేకించుతుందనీ, దేశంలో అల్లరులు జరుగుతాయనీ, ఆశించారు. వారిఆశలు నిరాశలయ్యాయి. ప్రభుత్వంపై ప్రజల అసంతృప్తి తీవ్రమయింది. ఐక్యతకొరకు ప్రయత్నాలు బలపడుతున్నాయి. ప్రభుత్వ కార్యనిర్వాహకసభ్యులైన అనీ, సర్కార్, మోడీ[illegible] కూడా రాజీనామాయిచ్చి బయటికి వచ్చారు.

వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మితవాదనాయకులతో సహా, ఏకగ్రీవంగా ప్యాసుచేసిన తీర్మానంచూచి అయినా ప్రభుత్వాధికారులు కండ్లు తెరవాలి. భారత ప్రజలలో ఒక్కరుకూడా, ప్రపంచంలో నిజమయిన ఫాసిస్టు వ్యతిరేకులెవరూకూడా, మహాత్ముని యింకా జెయిలులో వుంచే ప్రభుత్వ పాలసీని బలపరచుట లేదు. వంతమాంగదళంవారు, దేశద్రోహులు మాత్రమే, ప్రభుత్వ మొండితనానికి చరిత లెగురవేస్తున్నారు.

ఈ భారత ప్రజాభీష్టాన్ని ప్రభుత్వం ఎంతకాలం అడ్డగలదు? [illegible] బలపడుతున్న ప్రజల ఐక్యకంఠ నినాదాన్ని ప్రభుత్వం ఎదిరించలేదు. ప్రజలు గాంధీజీని విడుదల చేయగలరు. వారికా శక్తి వుంది.

తక్షణమే గాంధీజీని విడుదలచేయాలి!

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శియైన కామ్రేడ్ పి. సి. జోషి అధ్యక్షతను, బొంబాయి కాంగరీ మైదానంలో 14-2-43 వ తేదీని గాంధీజీ విడుదలకై బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. సుమారు 10,000 మంది హాజరయారు. మొదట "హిందీ-హం-చాలీస్ కరోడ్" (భారతీయులం అంతాకలసి 40 కోట్ల మందిమి) అనే గీతం శ్రోతలను ఉద్రూతలూగించింది. తరువాత, హైదరాబాద్ కామ్రేడ్ మగ్దూమ్ రచించిన "జంగ్-ఏ-ఆజాదీ" (ఇది మన స్వాతంత్ర్య యుద్ధం) అనే గీతాన్ని మరొక దళం అత్యుత్సాహంగా పాడారు. పిమ్మట కామ్రేడ్ జోషీ ఉపన్యాస వేదిక నెక్కుతూంటే, "కమ్యూనిస్టు పార్టీ విజయా హో," "సోవియట్ యూనియన్ విజయా హో" అనే నినాదాలు మిన్నుముట్టాయి.

కామ్రేడ్ సార్దేశాయి, గాంధీజీ తన ఉత్తరాలలో విధ్వంస కార్యక్రమాన్ని ఎలా ఖండించాడో, దేశంలో ఆహార సమస్యా పరిష్కారానికి మార్గమెలా చూపాడో వివరించుతూ, గాంధీజీని విడిపించడానికి హిందువులు - మహమ్మదీయులు భారతీయులందరూ నడుము కట్టాలని హెచ్చరించాడు. కామ్రేడ్స్ అయోధ్యప్రసాద్, సోమనాథ్ లహిరీలు ఉపన్యసించిన తర్వాత కామ్రేడ్ జోషీ యీ క్రింది విధంగా ఉపన్యసించారు: నేడు కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే ఆహార సమస్యను పరిష్కరించడానికి తీవ్ర ప్రయత్నం చేస్తోంది గాంధీజీ - కాంగ్రెసుకూడా బయట ఉంటే, ఈ సమస్యను చాలావరకు పరిష్కరించియుండేవారు. దేశాన్ని కరువునుండి రక్షించడానికి గాంధీజీని మనం విడుదల చేయించుకోవాలి. ప్రజా ఐక్యత ఒక్కటే ఇందుకు మార్గం. గాంధీజీ 70 సంవత్సరాలు దాటిన వృద్ధు. ఆయనను రక్షించడానికి వేగంగా హిందూ - మహమ్మదీయులు ఏకం కావాలి." తరువాత, "ఉఠో, జాగో, భూకే బందీ!" (ఆకలిగొన్న అనాధులారా! లేవండి మేలుకోండి!) అను అంతర్జాతీయ గీతాన్ని దిక్కులు పిక్కటిల్లేటట్లు పాడిన తరువాత సభ ముగిసింది.

దేశభక్తులకు మనవి

ఆంధ్రదేశంలో అనేక ప్రాంతాలనుంచి, గాంధీజీ ఉపవాసం కాంగ్రెసు దేశభక్తులలో నిస్పృహను కల్గించిందనీ, ఏదో విధంగా జైలుకు పోవాలనే ఆతురపడుతున్నారనీ, వార్తలు మాకు వచ్చాయి. ఫార్వర్డుబ్లాకు ముఠా నినాదాలకు మోసపోయిన దేశభక్తులు అనేకమంది, గాంధీజీ ప్రకటన జూచి తమ పొంపాటును తెలసికొన్నారు. కాని, వారిలో ఓటమితత్వం వ్యాపించి వుంది. నిరంకుశాధికారులు ప్రజాభిప్రాయానికి లొంగుతారా అనే అవిశ్వాసం వారిలో ద్యోతకమవుతూంది. అరాజకచర్యలు కాంగ్రెసు పాలసీ కాదని వారు తెలసికొన్నారు. ప్రజల బలంపై వారికి విశ్వాసం తగినంత లేదు. అందుచే శాసనాలను ఉల్లంఘించి, ఏదోవిధంగా జైళ్ళకు పోవాలనే నిస్పృహ వారిలో వ్యాపించింది.

అట్టి దేశభక్తులందరికి కమ్యూనిస్టుల విన్నపమేమంటే, యిది నిస్పృహకు సమయంకాదు. జైళ్ళకు పోవడంవల్ల కర్తవ్యాన్నుంచి పారిపోవడమే అవుతుంది. గాంధీజీ జీవితానికి ప్రమాదమేర్పడిన సమయంలో, ప్రజలందరిని ఐక్యపరచుదాం. ప్రజా సమీకరణ ద్వారా గాంధీజీని విడుదల చేయించగలం: చేయించుదాం. 40 కోట్ల భారత ప్రజల కోర్కెను ఏ ప్రభుత్వమూ అడ్డు పెట్టలేదు. ముస్లింజాతుల స్వయంనిర్ణయ హక్కును గుర్తించి, కాంగ్రెసు - లీగు ఐక్యతపై ఆధారపడిన జాతీయైక్యతను నిర్మించుదాం. దీని ద్వారా గాంధీజీని విడుదల చేయించడమే గాకుండా, జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకోగలం. తద్వారా జపాను దుండగీడులనుండి మాతృదేశాన్ని రక్షించుకోగల్గుతాం. భారత స్వాతంత్ర్యాన్ని స్థాపించుకోగల్గుతాము.

గాంధీజీ దగా జేశాడనీ, జాతీయపోరాటాన్ని వదలివేశాడనీ దుష్ప్రచారం చేస్తున్న ఫార్వర్డుబ్లాకువారిని, జపాను ఏజంట్లను, ప్రజలకు దూరంచేదాం. వారు ప్రోత్సహించే విధ్వంసక చర్యలను దేశభక్తులందరం కలసి అరికట్టుదాం. ఇవే నేడు, విషమ పరిస్థితులను తొలగించడానికి దేశభక్తులందరు నెరవేర్చవలసిన కర్తవ్యాలు:

గాంధీజీ విడుదలకొరకు:—

ప్రజలందరం ఐక్యమవుదాం!

విధ్వంసక చర్యలను ఆపుచేదాం!!

11-2-43 వ తేదీని వేములపల్లి వెంకటదాసుగారి అధ్యక్షత క్రింద జరిగిన నెల్లూరు జిల్లా యువజనసంఘ కార్యవర్గ సమావేశంలోనూ; 12 వ తేదీని కామ్రేడ్ బి. శంకరయ్య అధ్యక్షత క్రింద కావలిలో జరిగిన బహిరంగ సభలోను; 14 వ తేదీని బత్తల శంకరరెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగిన అల్లూరు గ్రామ రైతు సమావేశంలోనూ; 15 వ తేదీని కామ్రేడ్ బి. శేషయ్య అధ్యక్షతక్రింద జరిగిన ఇందుపూరు గ్రామ రైతు మహాసభలోనూ.... గాంధీజీ యొక్క విడుదలను కోరుతూ తీర్మానాలు గావించబడ్డాయి.

ఇతర స్థలాలలో

గాంధీజీని, కాంగ్రెసు నాయకుల్ని విడుదలచేసి జాతీయ రక్షణకై జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించవలసిందని కోరుతూ, 16 వ తేదీని కృష్ణా జిల్లా వ్యవసాయ కూలీ సంఘంవారు వైస్రాయికి తంతి పంపించారు. ఇట్టి తంతినే మచిలీపట్నం యువజనసంఘం, యువజన విద్యామందిరం, లోకం రామచంద్రరావుగారు పంపారు. కొండూరులో వింగళి సూర్యనారాయణ గ్రంథాలయ సంఘం. దుగ్గిరాలలో శ్రీ విఠల్‌దాసు, ఎన్. నారాయణమూర్తి. జె. వెంకటేశ్వరరావు గారలు కూడా వైస్రాయికి తంతి నిచ్చారు.

అనంతపురం జిల్లా

ఈ జిల్లాలో రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యులైన చిదంబర రెడ్డిగారు, జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి విద్వాన్ విశ్వంగారు, వివిధ కాంగ్రెసు ప్రచారకుల కొక సర్క్యులర్ను పంపారు. అందులో గాంధీజీ ప్రారంభించిన నిరశనవ్రతంవల్ల ప్రజలను ఉద్రేకులై శాసన ధిక్కారం చేయవద్దని హెచ్చరించారు. ఇతర సంస్థల సహకారంతో గాంధీజీ విడుదలను కోరుతూ వైస్రాయికొక టెలిగ్రాం; జిన్నా గాంధీజీ విడుదలను కోరి, రాజకీయ ప్రతిష్టంభనను తొలగించవలసిందని కోరుతూ మరొక టెలిగ్రాం పంపవలసిందని సూచించారు. సర్క్యులరులోని ఆఖరు వాక్యం యిది: "గాంధీజీ - వైస్రాయిగార్లకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను బాగా చదవండి. దేశంలో జరిగిన అల్లరులకు ఆయన ఎట్లా బాధ్యుడుకాడో, ఎంత బాధ పడుతున్నాడో గమనించండి. సహనంతో పనిచేయండి."

జిల్లాముస్లింలీగ్ కార్యదర్శి, డాక్టర్ మహమ్మదాలీగారు వైస్రాయికి ఈ క్రింది టెలిగ్రాం పంపించారు: హిందూ - మహమ్మదీయ ఐక్యత సాధ్యం, గాంధీజీని విడుదల చేయడం అవసరం" ఖాన్‌సాహెబ్ హమీదుద్దీన్ అనే మరొక ముస్లింనాయకుడు కూడా ఇట్టి టెలిగ్రాంనే పంపించాడు.

అనంతపూర్ విద్యార్థి సంఘం, జిన్నా గాంధీజీయొక్క విడుదలకై కృషి చేయవలసిందని కోరుతూ ఒక టెలిగ్రాం ఇచ్చింది.

125 టెలిగ్రాంలు

గాంధీజీ నిరశన వ్రతాన్ని గురించి బెజవాడ సిటీ కమ్యూనిస్టుపార్టీ తరపున ఒక కరపత్రం ఇంటింటికీపంచి పెట్టబడింది. గాంధీజీని విడిపించవలసిన బాధ్యత ప్రజలమీద ఉన్నదని విశదపరచ బడింది.

గాంధీజీని వెంటనే విడుదల చేయాలని కోరుతూ బెజవాడ నుంచి వైస్రాయిగారికి వంద టెలిగ్రాంలు వెళ్లాయి. నగరంలోని వివిధ కార్మిక సంఘాలు, యువజన, విద్యార్థిసంఘాలు, మహిళా సంఘం, కంపౌండరు సంఘం, తంతి వార్తలంపాయి. నగరంలో వకీళ్లు, స్వయంగా 25 టెలిగ్రాంలు పంపారు.

ఏలూరు తాలూకా నుంచి

ఏలూరు తాలూకా నుంచి కమ్యూనిస్టు పార్టీ కమిటీ తరపున కార్మిక వర్తక, యువజన, రైతు సంఘాల తరపున 20 టెలిగ్రాంలు, గాంధీజీని విడుదల చేయవలసిందని వెళ్లాయి

రేపల్లె, పిఠాపురం, కంభం తాలుకాలనుంచి ఇదే విధంగా వైస్రాయికి సందేశాలు వెళ్లాయి

సవరణ

6 పేజీలో బెజవాడ రిల్వేయు డిపోల వద్ద అనేవ్యాసంలో "గాంధీనగరం డిపో[illegible] శీర్షిక క్రింద" 108 శేర్లు రావలసింది 105 శేర్లు చేయడం" బదులు 116 శేర్లు చేయడం అని వుండవలెను.

ఆంధ్ర సారస్వత రంగంలో
నూతన శకారంభం

అభ్యుదయ రచయితల మహాసభ

— కామ్రేడ్ తాపీ మోహన్‌రావ్

[illegible] అనిపూపమైన పమయం[illegible]ప్రపంచంలో [illegible] చంపర్షణ [illegible] విన్నవిన్న [illegible] పరస్పర విరు[illegible] మాతులవున్నాయి. [illegible] కావలసిన మార్పు ఒక్క క్షణంలో [illegible]... నంపు శిశానాలో పాతుకుపోయిన [illegible] శృతిలో ఎగిరిపోతున్నాయి..." అని [illegible] 13, 14 తేదీలలో తెనాలిలో జరిగిన ఆంధ్ర అభ్యుదయ రచయితల మహాసభలో శ్రీ తాపీ ధర్మారావుగారు తన అధ్యక్షోపన్యాసం ప్రారంభించారు.

ఈ నాడు

[illegible] శక్తులూ, అభివృద్ధి నిరో[illegible] కోసం పెనగులాడుతున్నాయి. ఈ పెనగులాటలోనే ముందుగతి నిర్ణయమవుతుంది. భవిష్యత్ ప్రపంచం ఆకారం పొందుతూంది. ఈ సంఘర్షణ ఫలితంగానే ధర్మారావుగారు చెప్పిన మార్పులు కలుగుతాయి. ఈ మార్పు సమాజం [illegible] చైతన్యాన్ని, నూతన జ్ఞానోదయాన్ని కలిగిస్తూంది. బాధ్యతలను గుర్తించడం [illegible] అంచనా వేయడంలోను, [illegible] బయలుదేరదీసింది. రచయి[illegible] ఈ మార్పుకి తలఒగ్గక తప్పిందికాదు. [illegible] విడిచిపోయి, ఏదో స్వప్న ప్రపంచం [illegible] కాలం గడవగల[illegible] [illegible] నిదర్శనం నిన్న తెనాలిలో జరిగిన మహాసభ.

అధ్యక్షోపన్యాసంలో ధర్మారావు గారన్నట్లు:

"[illegible] దేశంలోనయినా, ఏ కాలంలోనయినా, రచ[illegible] చేయవలసిన పని చాలా వుంటుంది. గతించిన విషయాలను శోధిస్తారు - నిర్దాక్షిణ్యంగా: ప్రస్తుతాన్ని [illegible] చేసుకుంటారు - నిష్పక్షపాతంగా: దానికి రాగడా[illegible] చూపుతారు - నిరాటంకంగా. ఇంత మన [illegible] అభ్యుదయ రచయితల పని మరీ [illegible] ఇంత ఎక్కువగా వుండడానికి కారణం [illegible] మనకున్న సాహిత్యమే. ఆ వాఙ్మ[illegible] అదునుకు పనికివచ్చింది తక్కువ, అభివృద్ధికి [illegible] ఆ సాహిత్యంలో ఉన్న మను[illegible] మనవి [illegible] వినోదాలు నిర్వేదాలు మనకున్న [illegible] మన దారలోకం. అదొక మాలోకం.

గద్దిపోచ

అష్టభోగ్యాలలో తులతూగుతూ వుండే విలాస పురుషులను గురించి రాశారు. కడుపునిండా తిని కాళ్లు చాపుకుంటూ విలాస పురుషులు ఆనందించేవారు..... ఆ రోగులకుండే సమస్యలనే పెంచి పెద్దచేసి గ్రంథా[illegible] మిగిలిన కోటానుకోట్లు రచయితలకు కన[illegible] అలగాజనం, పట్టిమాల - పెద్దేదా? [illegible] దాన్ని గురించి రాయడమెందుకు? ఏముంది రాయడానికి? పట్టెడెత్తు నికారితనం - [illegible] కావాలి? అదీ దారిద్ర్యం? కలిక పేదను [illegible] సంతోషం కలిగే పద్ధతినే వర్ణిం[illegible] గురించి రాసినా అధికుల మన్న[illegible] రాశారు. [illegible] లేదని [illegible] కాలుతున్న పొట్టకు [illegible] లేదని [illegible] ప్రజాసామాన్యం గద్దిపోచయింది. ప్రత్యే[illegible] పెద్దవారయారు. ఉయ్యాల లూగుతున్నవారికి [illegible] చూపించింది [illegible] కాని, [illegible] చేస్తుండినవారి నెమ్మకట్టి ఎక్క ముక్క[illegible]యింది."

మహాశక్తి

[illegible] ప్రజాసామాన్యం ఒక గద్దిపోచ కాదు [illegible] మహాశక్తి, మహాసామ్రాజ్య శక్తుల్నయినా [illegible] ఎదిరించి నిలవడానికి సాహసిస్తుంది; [illegible] పరిమార్చడానికి [illegible] ఈనాటి ప్రజాసామాన్యం. తనకు [illegible] అవసరం [illegible] మిచేయాలో [illegible] ప్రజాసామాన్యం ఈనాడు గుర్తించింది. "రచనా [illegible] కావాలి, "ప్రజాసమస్యల నెదుర్కొనే [illegible] కావాలి." "సాహిత్యం సమాజానికి [illegible] అందరికి అందులను చేసిన సాహిత్యం [illegible]" "పాసిస్టు మిలిటరిస్టు కాని రచనలు [illegible]" అని 13 వ తేదీ ఉదయం మహాసభ [illegible] అధ్యక్షుల్ని ఊరేగిస్తూ, ప్రజలు ఎలు[illegible]

గత్తి చాటకంలోనే ఈవిషయం స్పష్టమౌతూంది. సాహిత్యం అంటే ఆకాశంలో ఏ అందని పండో అని ప్రజలు దూరంగావుండిన రోజులు పోయాయి: తమ సమాజాభివృద్ధికి సాహిత్యం ఒక సాధనమని గుర్తించిన రోజులువచ్చాయి.

రెండు రోజుల మహాసభ కార్యక్రమంలోను ఈ సత్యమే అంత కంతకు సుస్పష్టమయింది. సభకు వివిధజిల్లాలనుండి ప్రతినిధులు వచ్చారు. తక్కిన జిల్లాలనుండి ఉత్సాహవంతులు జాబులు రాశారు - సంఘకార్యక్రమాన్ని తాము తప్పక కొనసాగిస్తామని. వీరిలో ఎవరేపార్టీవారైనా, ఎవరివర్గం ఎలాంటిదైనా, సారసత్వయొక్క బాధ్యతను గుర్తించడంలోను, ఆబాధ్యతను నిర్వర్తించే మార్గం ఆలోచించడంలోను, అందరిదీ ఒకటేదృక్పథం. వీరిలో పెద్ద పాండిత్యం కలవారెవ్వరూలేరనే చెప్పాలి. అయినా వారందరూ ప్రజాసమస్యల్ని హృదయానికి హత్తించుకున్నవారు. వీరంతా ప్రజాసాహిత్య సేవకులు.

ప్రజాసాహిత్య యుగం

అందువల్లనే, మహాసభ సందర్భంలో వీరు రాసి చదివిన గేయాలు, పద్యాలు, సభకు వచ్చిన వేలాది ప్రజల్లో ఎంతో ఉత్సాహం కలిగించాయి. వీరి రచనల ప్రభావంచేత సభకువచ్చిన ప్రేక్షకులు సభా కార్యక్రమంలో పూర్తిగా లీనమైపోయేవారు. రచయితల సభల్లో ప్రజాసామాన్యం ఇలా లీనమైపోవడం ఇదివరకు కనివిని యెరుగని విషయం. ఆంధ్ర సారస్వత రంగంలో ఒక కొత్తదశ, ప్రజా సారస్వత యుగం, ప్రారంభమయిందనడానికి ఇదే ఒక ప్రబల నిదర్శనం.

13 వ తేదీ సాయంత్రం జరిగిన బహిరంగసభలో కొందరు రచయితలు తమ గేయాలను చదివి వినిపించారు. శ్రీ ముక్కామల నాగభూషణంగారు, మన గాల రైతులను గురించి గేయం చదివి వినిపించారు. అది చాల పెద్దది. కొంత చదివి ఆపబోయారు నాగభూషణంగారు. "పూర్తిగా చదవండి," అని సభలో నుంచి హుకుం వచ్చింది. శెట్టి ఈశ్వరరావ్, "బానిసల దేశమా ఓ భరత దేశమా," అనే గేయం సభికుల హృదయాలను కరిగించింది. పాట పూర్తికాగానే, "మరొక పాట, ఇలాంటిదే ఇంకొకట,"ని ఎన్నో గొంతుకలు ఒక్కసారి కోరాయి. చావలి రామచంద్రరావు ఇంచుమించు పదిహేనేళ్ల వాడు. ప్రజలందరూ ఏకమైతే — "అడ్డేది, ఎదురేదిరా," అంటూ గేయం రాశారు. ప్రజాశక్తిని అణచివుంచడానికి ప్రయత్నిస్తున్న ఇతర శక్తులకు ఒక్కొక్క కొరడా దెబ్బ అంటించాడు. ఒక్కొక్క చరణం చదువుతుంటే కరతాళ ధ్వనులు మిన్నుముట్టేవి. ఒక ముసలి తాత, చేయూతగా పట్టుకున్న కర్రను క్రిందపారేసి, పట్టరాని ఆనందంతో చప్పట్లు కొట్టాడు. రామచంద్రరావు పాట ముగించగానే అతనిచుట్టూ ఎందరెందరో గుమిగూడి అతని పుట్టు పూర్వోత్తరాలను ఎంతో ఆప్యాయంగా అడగడం మొదలెట్టారు. ప్రజా సాహిత్యం కోసం కృషిచేసినవారిని పిన్నా, పెద్దా, అనక ప్రజలు ఎలా ప్రేమిస్తారో దీనివల్ల తెలుస్తుంది. శ్రీమతి వట్టికొండ విశాలాక్షి, వట్టాభిరామారావు, ఇంకా ఎందరెందరో, ప్రజాజీవితాన్ని గురించి చక్కగా గేయాలు చదివి వినిపించారు. "ఇలాంటి కవిత్వం ఇదివరకెన్నడూ వినలేదండి," అనే మాటలు సభలో పలుమూలలా వినిపించాయి.

ఈ రచన అన్నిటిలోను కనబడుతున్నది. ప్రజాజీవితం: ప్రజల జీవిత సమస్యలు. వాటి నెదుర్కొడానికి వారు చేస్తున్న కృషి. ధర్మారావుగారు పేర్కొన్న మూడు గాలిమాటలు - దేవుడు, ప్రేమ, కర్మ - వీటిలో మచ్చుకయినా కనబడవు. మురళీధరరావు దేవుణ్ని పనారచేస్తూ కలంసాగించాడు. మరో రచయిత కర్మసిద్ధాంతాన్ని ఎత్తిపొడిచారు. దేవుడు, ప్రేమ కర్మ అనే వాటిని సాధనాలుగా తీసుకొని స్వార్థపరులు పూర్వం ఎంత మోసం చేశారో ధర్మారావుగారు చక్కగా చిత్రించారు. "ఈ మూడింటిమీద ధ్వజమెత్తవలసిన బాధ్యత యువరచయితల కుంద"న్నారు. ఆబాధ్యతను యువరచయితలు అప్పుడే తమ భుజం మీద వేసుకున్నారు. ధర్మారావుగారు చెప్పినట్లు "నిజాన్ని మఱుగుపరచి, ప్రజలను చిన్నపరచిన వాఙ్మయం; అబద్ధాలకు చేయూతనిచ్చి, అధికులను బలపరచే సాహిత్యం; కల్లలకు, కలిక తనానికి పట్టుకొమ్మయి జనసామాన్యానికి ద్రోహంచేసిన సాహిత్యం" ఇక అంతరించిపోతుందనడం నిర్వివాదాంశం.

ఏ భాషైతేనేం?

రెండోరోజు సాయంత్రం సభలో యస్. మహబూబ్ అనే మహమ్మదీయ రచయిత ఉర్దూ భాషలో ఒక గేయం వినిపించాడు. దురాశాపరులు ప్రజాసామాన్యాన్ని ఎలా పీడిస్తున్నారో, ఈ పీడనుంచి రష్యా ప్రజ లెలా విముక్తి పొంది, శాంతి, అభ్యుదయ, సౌఖ్యాలను అనుభవిస్తున్నారో, అలాంటి రష్యామీద హిట్లరు ఎలా విరుచుకుపడ్డాడో, రష్యా ప్రజలు హిట్లరు నాజీ తత్వాన్ని ఎలా సమాధిచేస్తారో, తేలిక భాషలో రాశాడు. భాష ఉర్దూ ఐనప్పటికీ, తేలికమాటలవడం వల్ల, భావం చాలామందికి అర్థమవడంవల్ల, సభికులు ఆ రచనకు ఎంతో ఆనందించారు. ప్రజా సారస్వతానికి భాష, జాతి, మత, సరిహద్దు లుండవనడానికి ఇదొక నిదర్శనం.

ఈ మహాసభలో బహిర్గతమౌతూన్న చక్కని ప్రజా చైతన్యం, యువ రచయితల కార్యదీక్ష, శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మ, శ్రీ ఏటుకూరు వెంకట నరసయ్యలాంటి పూర్వ రచనా నిపుణులను సభావేదికపైకి ఈడ్చుకువచ్చాయి. ఇన్నాళ్లూ తామనుసరిస్తూవచ్చిన సంప్రదాయాలమీద, ఈ మహాసభ కత్తి కట్టిందని తెలిసికూడా, ఈ సహృదయులు వేదికపైకి వచ్చి మహాసభను ఆశీర్వదించకుండా వుండలేకపోయారు "పాతలో రోతనంతా విడిచిపెట్టండి; మీకు పనికివచ్చే అంశాలను తీసుకొని, సజీవమైన భాషలో, సజీవ వాఙ్మయాన్ని సృష్టించండి - అభ్యుదయం పొందండి" అని దీవించారు. ఇటువంటివారు ఇంకా వుండకపోరు. సమాజంలో అన్ని రంగాలతోపాటు, సారస్వత రంగంలోకూడా కలుగుతున్న పరిణామానికి పెడమొగంపెట్టక, ఆ పరిణామానికి అనుగుణంగా తాముకూడా వికాసం పొందుతూ, దానికి మరింత చేయూత నివ్వగల పెద్దలు ఇంకా ఎందరో ముందుకు రాగలరని ఆశ.

అదొక గౌరవం

రచనా పుత్సాహంగల యువకులలో ఈ మహాసభ ఎంతో ప్రోత్సాహం కలిగించింది ఒక యువకుడు అదివరకు ఏదో కాస్త రాస్తూవుండేవాడు. అభ్యుదయ రచయితల సంఘమేర్పడనున్నదని విన్నాడు, మహాసభ కార్యక్రమం, అక్కడి చైతన్యం చూచాడు. సంఘంలో సభ్యుడుగా ఉండగల గౌరవానికి అర్హత సంపాదించుకోవాలనే దీక్షకలిగింది. తన శక్తినంతా కేంద్రీకరించి రచనకు కూర్చున్నాడు. ప్రజా సమస్యల్ని ప్రతిబింబిస్తూ ఒక చక్కని గేయం రాశాడు. సంఘ సభ్యత్వం సంపాదించుకున్నాడు. ఆంధ్ర సారస్వతరంగంలో ఇప్పుడు ప్రారంభమైన ఉద్యమం యొక్క ప్రత్యేకతలలో ఇదొకటి. మహాసభకు వేలకొలది ప్రజల్ని సమీకరించింది; తమకు సాహిత్యంమీద పలుకుబడి వుందని గుర్తింపజేసింది; సాహిత్యంవల్ల వారిలో చైతన్యం కలిగించింది. ఇక నిర్మాణ విషయంలో అభ్యుదయ రచయితల సంఘానికి ఉత్సాహవంతులైన యువకుల నెందరినో సమీకరిస్తూంది; అభ్యుదయ రచన ఒక మహా ఉద్యమంగా సాగే జాడలను కనబరుస్తూంది. ఇక విది జయప్రద మవుతుందనడానికి సందేహమెందుకు?

మహాసభ పూర్తి అయిన తరువాత "[illegible]" అనే నాటక ప్రదర్శన జరిగింది. ఇది ఒక [illegible] నాటకానికి అనువాదమే అయినప్పటికీ, ఏ [illegible] శ్రీ యెదుర్కొనే సమస్యలను, వాటిని [illegible] చేయగల మార్గాన్ని [illegible] నిజంగా అన్ని దేశాలను, అన్ని సమాజాల [illegible] యుంచేదే. ఈ నాటకాన్ని ప్రదర్శించిన [illegible] రిద్దరు తప్ప, మిగిలినవారంతా ఇదివరకు [illegible] అనుభవం లేనివారు. ఐనా, [illegible] ఒంచే మాదిరిగానే ఈ నాటకాన్ని [illegible]ర్శించారు. నాటకానికి సుమారు 1500 మంది [illegible] నాటకం మరో దేశానిదే ఐనప్పటికీ, [illegible] తమవే అన్నట్లున్నాయి. నాటకంలో [illegible] లేదు. అయినా, ఈ 1500 మంది [illegible] ధ్యానంతో నాటకాన్ని చూచి, ఆనందించారు. [illegible] పూర్తి కాగానే "అభ్యుదయ రచయితల [illegible] జేయు!"అనే నినాదం మిన్నుముట్టింది.

నిర్మాణం

సభలో "ఆంధ్ర అభ్యుదయ రచయి[illegible] సంఘం" ఏర్పడింది. శ్రీ చదలవాడ పిచ్చయ్య[illegible] కార్యదర్శి సంఘం తరపున ప్రచురణ[illegible] శ్రీ తాపీ ధర్మారావుగారు, తుమ్మల వెంకట్రామ[illegible] చదలవాడ పిచ్చయ్యగార్లు సంపాదకవర్గంగా [illegible] బడిరి.

ప్రతి ప్రాంతంలోను అభ్యుదయ రచ[illegible] సంఘాల నేర్పరచి, జిల్లాసంఘాలను నిర్మించి, [illegible] నొక ఉద్యమంగా సాగించడానికి తీర్మానం జరిగి[illegible]

విశ్వమానవ అభ్యుదయానికి గర్భశత్రువు[illegible] ఫాసిస్టు సైనిక సామ్రాజ్యవాద యుద్ధ తత్వాలు, [illegible] లు, పతనానికి దారితీస్తాయని సభవారు గుర్తించి, ఇప్పటి యుద్ధాన్ని ప్రజాశక్తులకు జయప్రదమగు[illegible] తుదముట్టించాలని తీర్మానించారు. ప్రెస్, పీకప్[illegible] ఇండియా రక్షణచట్టం మొదలయినవాటిపేరిట ఇండియా ప్రభుత్వం, దేశంయొక్క విజ్ఞానాభివృద్ధికి ఆటంకాలు కలిగించడాన్ని ఖండిస్తూ, వెంటనే ఈ [illegible] విధానాన్ని రద్దుచేయాలని కోరారు. విద్యార్థి [illegible] మాన్ని ఈ సభవారు అభినందించి, విద్యార్థుల అభివృద్ధికి అడ్డుపడే అధికారుల చర్యలను ఖండిస్తూ, [illegible] అలాంటి చర్యలు మానుకోవలసిందని కోరారు. [illegible] జన విద్యను గురించి, స్త్రీలకు పురుషులు, సారస్వత విషయంలో తోడ్పడడం గురించి తీర్మానాలు జరిగి[illegible]

భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి కారకుడైన గాంధీజీ ఉపవాసవ్రతం పూనినందుకు అందోళన తెలుపుతూ, బ్రిటిషు ప్రభుత్వం గాంధీజీని వెంటనే విడుదలచేసి, జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పాలని ఈ సభ తీర్మానించింది.

అభ్యుదయ సారస్వత పుత్పత్తికి తగిన [illegible] సౌకర్యాలు కలిగించవలసిందని సభవారు ప్రభుత్వాన్ని కోరారు.

మహాసభ అన్నివిధాల జయప్రదమయి, ఆంధ్ర సారస్వత రంగంలో కొత్త యుగాన్ని ప్రారంభించింది. అహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వేదాంతం [illegible] నారాయణగారు తన స్వాగతోపన్యాసంలో [illegible] "అఖిల భారత ప్రోగ్రెసివ్ రైటర్సు[illegible] మీరుకూడా హారమున ముత్యమువలె నుండు[illegible] ఆంధ్రులు స్వతంత్రులు, మేధావులు, ప్రతి [illegible] యందును వీరికి విశిష్టత ఉన్నదని ఇతరులకు [illegible] పరచగల"మని మొన్నటి మహాసభే వేయినోళ్ల [illegible] చాటింది ప్రజా సారస్వత విషయంలో మనం ఏదేశా[illegible] ఒకి వెనుకపడమని సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ గుర్తించారు.

హెచ్చరిక

అయినా ఒక్కమాట. కాలచక్రం శరవేగంతో పరుగులెత్తుతూంది. ధర్మారావుగా రన్నట్లు, [illegible] గడియ కన్నుమూసుకున్నామంటే ఒక శతాబ్దం [illegible] దగా వున్నామన్న మాట." అభ్యుదయ రచయితలు ఒక గడియకూడా కన్ను మూయకుండా వుండి, [illegible] పరిస్థితుల్ని గమనిస్తూ, సమాజాన్ని ముందుకు [illegible] విస్తూ, తమ విధిని నెరవేర్చుకుంటారని ఆశ.

"ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘానికి జై!"

[illegible]

రైల్వే కార్మికుల ఆందోళన

కామ్రేడ్ పోలేపెద్ది నరసింహమూర్తి

[illegible] ఆహారపదార్థాలలో ఏర్పడిన కరువు [illegible] మిగతా [illegible]తో పాటు రైల్వే కార్మికులు కూడా అధికంగా బాధపడిపోతున్నారు. [illegible] సాగింపబడుతున్న జపాను దురాక్రమణను [illegible] ఎదుర్కొనవలసిన ప్రస్తుత సమయంలో [illegible] విరామంగా సాగుతుండవలసిన [illegible]. దానికి బాధ్యులైన రైల్వే [illegible] నెరవేర్చవలెనంటే, [illegible] ఆహారసమస్య [illegible] [illegible] [illegible] పోవుటకు [illegible].

రైల్వే పనివారలకు [illegible] యుద్ధ అల [illegible] కేంద్రప్రభుత్వంచే 1939 లో నియమింపబడిన విచారణ కమిటీ, యుద్ధ [illegible] వస్తువులను అమ్మే [illegible] పనివారల [illegible] పొందు వుచితంగా [illegible] విధిగా స్థాపించాలని సూచిం[illegible] యాజమాన్యం [illegible] యెగరగొట్టి, [illegible] అంగీకరించింది. [illegible] ఆహారపదార్థాల ధరలు [illegible] ప్రభుత్వం మొదట [illegible] కొద్దికొద్దిగా [illegible] ధరల [illegible] కొద్ది [illegible] వస్తువులు దొరకటంకూడాలేదు. అయి[illegible] ప్రభుత్వ చవకధరల షాపు [illegible] ముందరిం[illegible].

ఆందోళన ఫలితంగా చౌకడిపోలు

[illegible] ఎమ్. రైల్వేలో యింతవరకు పెరం[illegible] గుంటకల్, బళ్ళారి, గుత్తి [illegible] చౌకడిపోలు [illegible] యీ సమస్యను [illegible] అసంఖ్యాకమైన బహిరంగసభలు [illegible]. మూడువందల మంది [illegible] వంతకాలతో మహజరు పెట్టటం మొదలైన [illegible] ఫలితంగా, యేజంటు కొద్దిగాకళ్లు తెరిచారు. [illegible] స్థాపించుటకు అంగీకరించారు.

జీతాల సమ్మె

గుంటకల్ కరువు ప్రాంతంలోవున్న రైల్వేజంక్షన్. [illegible] కంపెనీయొక్క సెంట్రల్ ఆఫీసుల [illegible] అప్పటికి చేర్చారు. వీటన్నిటితో [illegible] మరింత పెరిగినయి. వస్తువులు మధ్య [illegible] దొరకటంలేదు. అధికార్లకు యీ విషాద [illegible] కనపడలేదు. మలమల మాడుతున్న [illegible] గుంటకల్ బ్రాంచి [illegible] క్రింద గుంటకల్‌ను "ఏ" జోనుకు మార్చి 7-8-0 యుద్ధ [illegible] 10-8-0 యివ్వమనీ, 3-12-0 [illegible] యివ్వమనీ, చౌకడిపోలను స్థాపించమనీ, [illegible] 1000 సంతకాలతోటీ, మరొక తడవ 800 సంతకాలతోటీ, యేజెంటుకు మహజర్లు పెట్టేవారు. [illegible] బహిరంగసభలు జరిపారు. కావి, [illegible] ఆందోళనకు రైల్వే యేజెంటు కొంచెమైనా [illegible]. గత్యంతరంలేక, పనివారలు విరసన [illegible] తీసుకోకుండా సమ్మెను సాగించారు. [illegible] గడచిన తరువాత [illegible] జోనుకు మార్చు[illegible]టకు తనకు అధికారం లేదనీ, 3-12-0 కరువు భృతి యివ్వననీ, కావలిస్తే చౌకడిపోను పెట్టిస్తాననీ, యేజెంటు జవాబిచ్చారు. యుద్ధకృషి యెక్కడ కుంటు పడుతుందో అనే భావం కార్మికులలోనేగాని, యజ మానులలో ఎక్కడా కనబడదు.

ధనుకొండలో

దాని ప్రక్కనేవున్న ధనుకొండ బ్రాంచిలోని పని వారలు యిదేమోస్తరుగా ఆందోళన చేసినప్పటికీ, చౌకడిపోను తెరుద్దామని యింతవరకు యేజెంటుకు మనస్సుపుట్టలేదు. అచ్చట 1,000 మంది పనివారలు వున్నారు. కాని తగినన్ని ఆహారపదార్థాలు దొరకవు. అందువల్ల పనివారలు గుంటూరుకు వెళ్లి వస్తువులు తెచ్చుకోవాలి. దీనికిగాను కంపెనీవారు యీ వెయ్యి మందికి ఒకటే ప్రొవిజన్ ప్యాసు (సరుకులు తెచ్చుకో డానికి ఉచితంగా టిక్కెట్టు) యిచ్చియున్నారు. ఈ ప్యాస్ మీద నెలవురోజు చూచుకొని, ఒక్కొక్క కార్మి కుడే వెళ్ళి వస్తువులు తెచ్చుకోవాలి. ప్యాసు ఒక్కటి కావడంమూలంగా, అనేకమంది పనివారలకు దీనిని ఉపయోగించుకొనే అవకాశమే లేకుండా పోతున్నది. ఏదోవిధంగా పనివారలు వస్తువులు తెచ్చుకోకపోతే ప్రాణాలు వదలుకోవాలి. ధనుకొండనుంచి డ్రైవర్లు బెజవాడకు వస్తారు. బెజవాడనుంచి వీరిద్వారా [illegible] సరుకులు తెప్పించుకొనేవారు. ఇదిచూచి గార్డులు [illegible] టికెట్ ఇన్‌స్పెక్టరు [illegible] చేయటం మొదలు పెట్టారు. ఇదేవిధంగా గార్డులు సరుకులను తీసుకొని వెళ్ళేటప్పుడు కనికొద్ది డ్రైవర్లుకూడా రిపోర్టుచేయటం మొదలుపెట్టారు. వర్కర్సులో యీ విధంగా ఐక్యత నాశనమయే పరిస్థితులు యేర్పడినాయి.

ఈ తిప్పలన్నిటితోను పనివారలు అవస్థపడ్తెంది, చౌకడిపోకొరకు ఆందోళన ప్రారంభించారు. 200 సంతకాలతో యేజెంటుకు మహజరు పెట్టారు. బహి రంగ సభలద్వారాకూడ పోరటం జరిగింది. చివరకు జీతాలసమ్మెకూడా చేశారు. దాని ఫలితంగామరో రెండు ప్రొవిజన్ పాసులను బెజవాడ దాకా యివ్వటం జరి గింది. లోగడవున్న ప్రొవిజన్ ప్యాసుమీద 2 మణు గుల సరుకును తెచ్చుకోవాలి. కొత్తప్యాసుల మీద 4 మణుగుల సరుకును తెచ్చుకోవచ్చు. అయినప్పటికీ, రెండు ప్రొవిజన్ పాసులు ఏమాత్రం చాలవు. అసలు ధనుకొండలో చౌకడిపోలు తెరువవలసిందిపోయి, ఒక వాగన్‌ద్వారా సరుకులను తీసుకొచ్చి, ఒక్క జనవరి నెలలో సప్లయిచేశారు. ఫిబ్రవరిలో మాత్రం సప్లయి చేయనేలేదు.

యజమానుల తిరస్కార భావం

గుంటకల్లో జీతాలసమ్మె ఫలితంగా, బళ్ళారి, గుత్తి క్యేంద్రాలలోకూడా షాపులను తెరిచారు. బెజ వాడ [illegible] 700 సంతకాలతో చౌకడిపోకొరకు రెండుసెలలక్రిందట మహజరు పెట్టింది. ఏజెంటు దానికింతవరకు వకూ జవాబివ్వలేదు. పాకాల లోని కార్మికులు 800 సంతకాలతో ఈసమస్యపై మహజరు పెట్టినారు. దానికికూడా జవాబులేదు. రాజమండ్రి కార్మికులు అందరు చౌకడిపో కావాలని కోరుతుంటే, స్థానికాధికారులు యిచ్చట అవసరంలేదని తిరస్కా రంగా సమాధానమిస్తున్నారు.

ఎందుకూ పనికిరాని బియ్యం

ఈషాపుల్లో ప్రస్తుతం ఎందుకూ పనికిరాని బియ్యం యివ్వటం జరుగుతున్నది. కిందటి నెల ధనుకొండలో సప్లయి చేసిన బియ్యాన్ని మొట్టమొదట కొద్దిగా వండుకొని చూడగా, ఆవలాగ తయారుకావటం చూచి బియ్యమును తిరిగి యిచ్చివేయుటకు పనివారు చాలా మంది సిద్ధపడగనవద్దుకపోతే, దానిలోని క్లార్కు తీసుకోనని నిరాకరించాడు. ఈ షాపుల్లో సరుకు సప్లయి లేనప్పుడు, బజారుకన్నా చవక వస్తువులను అమ్ముతూ వుంటారు. బిట్రగుంటలో నవంబరు, డిసెంబరు నెల లలో ఒక నెలరోజులపాటు ఒక్కొక్కనికి నెలకు 20 శేర్లబియ్యం చొప్పునమాత్రం సప్లయిచేయబడింది. అచ్చటి కార్మికులలో పనిచేస్తున్న ఆహారకమిటీ 45 సేర్ల చొప్పున అయినా సప్లయి చేయవలసినదని కోరగా, యేజెంటు, స్టాకు వచ్చినప్పుడు అవిర గానే సప్లయి చేస్తానని ఓదార్చారు.

స్టాకు అయిపోతున్న ధనంగానే మరల వెంటనే స్టాకులను సప్లయి చేయటం లేనేలేదు. బ్రాంచెస్ ఏజెంటును స్టాకు పంపవలసిందని అడుగుతూ వైర్లు మీద వైర్లు యిస్తుంటేనేగాని కొత్త స్టాకులను పంప టం లేదు.

మిగతా వస్తువులు

మిగతా వస్తువులకొరకు పనివారలు చాలా అవస్థలు పడుతున్నారు. అందులో ముఖ్యమైనది కిరసనాయిలు బిట్రగుంటలోని పనివారలు దానిని తెచ్చుకోవాలంటే, కావలికి రావాలి. దాదాపు నెలరోజుల క్రిందట ప్రభు త్వం కావలిలోని ఒక వర్తకునకు కిరోసిన్ అమ్ము కునే లైసెన్సును యిచ్చింది కాని, 30 రూపాయలు, అంతకు తక్కువ జీతం తీసే ప వారికి, వుద్యోగస్తు లకు, సప్లయి లేనేలేదు. మరో అక్రమంకూడా జరుగు తున్నది. బిట్రగుంట షాపులో ప్రతి రూపాయి అమ్మ కానికి 0-0-9 చొప్పున పనివారలనుంచి వసూలు చేస్తున్నారు. ఈ షాపులు స్థాపించే విషయంలో కంపెనీ యజమానులు ప్రచురించిన నోటీసులలో యీ విధమైన షరతు యేమీలేదు. కంపెనీ యేజెంటు ఈ 0-0-9 వసూళ్ళను వెంటనే ఆపించాలి.

ఇతగ్యాంగు పనివారలు గ్రామాలకు సంబంధించి యుంటారు. వీరికి కంపెనీ అధికార్లు డిపోలుపెట్టక పోవటం వల్ల, మరే ప్రత్యేకవసతి కల్పించకపోవటం వల్ల, వారి గ్రామాలలో ధాన్యం నిల్వచేసుకొనియుండే ధనికరైతులమీద ఆధారపడి యుండవలసి వస్తోంది.

ఆందోళన పద్ధతులు

రైల్వే పనివారల యూనియన్‌యొక్క బ్రాంచెస్ అన్నీ చౌకడిపోలకొరకు, నిత్యజీవితంలో అవసరమైన వస్తువులన్నిటిని సప్లయి చేయాలనీ, వస్తువులను చవుకధరలకు అమ్మవలెననీ, ఓపెన్ లైన్ స్టాఫ్ (లైన్‌పొడుగునా పనిచేసే కార్మికులు, చిన్న స్టేషన్ల పనివారలు) షాపులకువచ్చి వస్తువులను కొనుక్కో వలెనంటే, గంట ప్రయాణంపట్టే దూరంలో షాపులను తెరువవలెననీ, 0-0-9 కమిషన్ వద్దని [illegible] నీ, లైనుమీది స్టాఫ్‌కు ప్రొవిజన్ [illegible] నీ, తీవ్రాందోళన చేయవలసియున్నది. [illegible] సంఘాల సంయుక్త ఆధ్వర్యంక్రింద [illegible] సబార్డి సమావేశాలను జరుపుతుండవలెను. [illegible] చౌకడిపోలు తెరువబడేట్లు పోరాటి ఆందోళన [illegible] పనివారల ఐక్యతలన్ని పటిష్టపరుస్తూ యుద్ధ [illegible] కొరకు కృషి చేయవలసి యున్నది. ప్రతి [illegible] కొరకుఆహార కమిటీలను యేర్పాటు చేయాలి.

ఆహారసమస్య పనివారలలో అందరికి, [illegible] మీనియల్సుకు, సబార్డినేట్లకు, క్లార్కులకు, [illegible] దించిన సమస్య. అందరిని ఒకే విధంగా యిది [illegible] బాధిస్తున్నది. అందుకని వీరందరి తరపునుంచి [illegible] కోబడిన ప్రతినిధులతో ఈ ఆహారకమిటీలను [illegible] జంక్షన్‌గావున్న స్టేషన్లలోను, ఓపెన్‌లైన్‌మీద [illegible] గ్యాంగు సెక్షన్లలోను, ఆహార కమిటీలను యేర్పాటు చేయాలి. గ్యాంగు సెక్షన్లలోని ఆహార కమిటీ[illegible] రోడ్డుసైడ్ స్టేషన్లలోనుంచికూడా ప్రతినిధులను [illegible] కోవాలి. ఈకమిటీలన్నీ యెక్కడికక్కడ స్థానికంగా ఉండే యితర కమిటీలతో సహకారం చేస్తూవుండాలి.

వాలంటీరు దళాలు

ఆహార కమిటీలతోపాటు వాలంటీరు దళములను ప్రతిబ్రాంచి యేర్పాటు చేయవలసియున్నది. ఈదళాలు మన యూనియన్‌యొక్క రోజువారి కార్యక్రమాన్ని కొనసాగించుటలో సహాయపడుతూ, ఒక్కొక్క కుటుంబానికి ఎంతెంత సరుకు అవసరమో లెక్కలు తీసుకోవటం, షాపువద్ద వర్కర్సుకు ప్రశాంతంగా వస్తువులుదొరికేట్టు చూడటం, వాటిలోదగాలేమీ జరగ కుండా చూట్టం; స్టాకులు యెప్పుడు అయిపోయేది కనిపెట్టి ఆహార కమిటీలవారికి తెలియపరుస్తూ వుండటం మొదలగు పనులు నెరవేరుస్తూ వుండాలి. వాలంటీరు దళాలయొక్క ఆవశ్యకత యింకా వున్నది. కార్మికులలో ఏవిధమయిన యుద్ధభీతి, కంగారు లేకుండా తమ పనులను ధైర్యంగా, ప్రశాంతంగా, అంటిపెట్టుకొనిజపాను దురాక్రమణదారులను [illegible] వేయుటకు అన్ని విధాలా తోడ్పడాలనే కార్యదీక్షతో పని చేసేట్టుగా రోజువారి ప్రచారంద్వారా వారిని తయా రుచేయాలి. స్త్రీల, పిల్లల, ప్రాణమానాలను, వర్కర్ల కుటుంబాల ఆస్తిపాస్తులను, కాపాడుతూ వుండాలి. స్థానిక ప్రజాసామాన్యంతో పనిచేస్తుండే వాలంటీరు దళాలతో సహకారంగా పనిచేస్తూ వుండాలి.

వీటన్నిటితో పనివారల ఐక్యతాబలం యూనియన్ ప్రతిష్ఠ సామ్రాజ్యవాదులనుంచి జాతీయ ప్రభుత్వ మును రాబట్టుకొనుటకు, తద్వారా జపానును ప్రజాసైన్య ముతో యెదుర్కొనుటకు, పై కార్యక్రమం సహాయ పడుతుంది.

ప్రబోధం

లేర నవయువకుడా, లేర నవయువకుడా
లేలేర నవయువకుడా -
సీలోని క్రొవ్వేడి నెత్రుపొంగేవేళ
వరవరమ్మున జీవనాడు లాడేవేళ....
ముందుకడుగేయరా, మందగతి బాయరా
అడుగడుగునా పుడమి మడుగు లొత్తేమరా
ఎర్రజెండా క్రింద ఎంతబాగుండిరా
లేయెండ తక్కులొక్కే లేత మొగము ! -
లేర నవయువకుడా, లేర నవయువకుడా
లేలేర నవయువకుడా -
సీలోని త్యాగమే నిర్మలజ్యోతి
సీలోని దీక్షయే సకల దిగ్జేత -
రార నవయువకుడా, రణరంగమునకు
పారతంత్ర్యంబింక పారిపోవాలి !....

పెరచి వెనుకాడక, విమవీధి జాడక
మునుముందు కర్తవ్యమును నిర్వహింపు
బ్రితికితే, స్వాతంత్ర్య భాగ్యమేపుంది
చస్తే, చరిత్రియే చాటి చెబుతుంది !
లేలే నవయువకుడా, లేర నవయువకుడా
లేలేర నవయువకుడా....
హిట్లర్లు, టోజోలు ఇంక ఇకిలిస్తారు
ఫాసిస్టు మూకలకు బదులుచెప్పాలి,
దేశంపు సంకెళ్లు త్రెంచివేయాలి !
ఇంతకంటె సమయ మింక చిక్కదురా
ఇంతకంటె శక్తి ఇంక దక్కదురా -
లేర నవయువకుడా, లేరనవయువకుడా
లేలేర నవయువకుడా -

— ప్రయాగ కోదండరామశాస్త్రి

తాడికొండ పుగాకు కంపెనీలో
కూలీలపై దౌర్జన్యం

తాడికొండ (గుంటూరు జిల్లా) ఐ. ఎల్. టి. డి. పుగాకు కంపెనీలో ప్రతి సంవత్సరం జనవరి మొదలు మే నెలవరకు దాదాపు 5,000మంది కూలీలు పనిచేస్తారు. ప్రతి సంవత్సరం పాత కూలీలనే తీసు కుంటే, సంఘం యేర్పడి కూలీలు బలపడిపోతారేమో [illegible] కంపెనీ మేనేజరు ఫిబ్రవరి 4 వ తేదీని [illegible] పరిశీలించి చేర్చుకొనసాగారు. దానితో [illegible] కూలీలు తమ్ము అక్రమంగా తొలగించడం [illegible] చెప్పుకొనుటకు కంపెనీలోకి వెళ్లారు. కంపెనీ దొర, అతని కావేదార్లు దౌర్జన్యంగా కూలీ [illegible] తరిమారు. [illegible] స్త్రీలు, పనిబిడ్డలతో [illegible] క్రిందపడి ప్రమాదాలకు గురి అయారు. [illegible] ఒక గర్భిణీ స్త్రీ కూడా ఉన్నది. ప్రక్క[illegible] మరొక స్త్రీ అమె చేసిన [illegible]వల్ల బ్రతి [illegible]. ఎందరో స్త్రీలు భయంవల్ల ఆవరణ కంపెనీలో [illegible] దిక్కుగానక, ముండ్ల తీగెలలో [illegible] గాయపడ్డారు. [illegible] ఏపెను గాజాల పెంకులు ఉన్నవంటే, అది [illegible] అమానుషమైన దౌర్జన్యమో [illegible] తెచ్చిపోయి. కొత్త కూలీలను గుమాస్తాలను [illegible] దెబ్బలా [illegible] సిద్ధమయేటప్పటికి, కామ్రేడ్ [illegible] కొత్త [illegible] పాత కూలీలకు మధ్య సఖ్యత నెల [illegible].

కూలీల కష్టాలు

కంపెనీలో కూలీల చేత రోజుకు 11 గంటలు పనిచేయిస్తున్నారు మధ్యాహ్నం పేరుకు 1 గంటలు వ్యవధి. కాని, ఒక గంటకూడా విశ్రాంతి యివ్వక పనిచేస్తారు. 2000 మంది స్త్రీలున్న ఫ్యాక్టరీలో ఆల్పాచమానానికి దొడ్డిలేదు. బయటికి చాలాదూరం వెళ్లవలసివస్తోంది. పైగా, తిరిగి వచ్చాక ఆలస్య మయిందని గుమాస్తాలు బెదరించడం, చేస్తున్నారు. కంపెనీ వద్ద తాగటానికి నీళ్లలేవు. కూలీలే యిండ్లవద్ద నుండి నీళ్ల తెచ్చుకోవాలని కొత్తఆర్డరు జారీ చేస్తున్నారు.

కూలీల అసంతృప్తి జ్వాలలను మేనేజర్లు ఇప్పు డైనా గ్రహించి, యీ క్రింది కోర్కెలను వెంటనే నెరవేర్చాలి.

1. ఎట్టి మినహాయింపులు లేకుండా, పాత కూలీ లందరినీ పనిలోకి తీసుకోవాలి.

2. 8 గంటలకంటె ఎక్కువసేపు పని చేయించ రాదు.

3. ఆహారపదార్థాల ధరలు విపరీతంగా పెరిగి పోయాయి కాబట్టి, పురుషునికి 0-12-0, స్త్రీకి 0-10-0 చొప్పున కూలి యివ్వాలి.

4. కంపెనీ యజమానులేమంది నీళ్ల సప్లయి చేయాలి.

5. స్త్రీలు ప్యానుకు చాలాయిబ్బంది పడుతున్నారు కాబట్టి, కంపెనీవారే తడికలతోమరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి.

— కామ్రేడ్ రామకోటి

[illegible]

"విప్లవ జ్వాల"

రచయిత: వట్టికొండ రంగయ్యగారు,
వెల: అయిదణాలు.
దొరకుచోటు: ఎస్. ఎన్. రాయ్, లక్ష్మీ విలాస్, గాంధీచౌక్, తెనాలి.

ఇదొక ఫాసిస్టు వ్యతిరేక గేయాల సంపుటి. జాతీయ అంతర్జాతీయ రంగాల్లో ఇప్పటి పరిస్థితులు పోకడ కొంతమంది రచయితల్లో కొత్త చైతన్యాన్ని కలిగించింది. కవికోసమే కవిత్వమనే ధోరణి కొంత వరకయినా పోగొట్టి, ప్రజా చైతన్యంకోసం, ప్రజాభి వృద్ధికోసం కృషి చేయుడానికి వారిని పురికొల్పింది. ఇలాంటి కృషే వట్టికొండ రంగయ్యగారి "విప్లవ జ్వాల"లో కనబడుతుంది. రచయితల్లో ఈ చైతన్యం ఇంకా వ్యాపించగలదని ఆశ.

పరిస్థితులను అంచనా వేయుడంలోను, దేశాభి మానుల కర్తవ్యాన్ని గుర్తించడంలోను రంగయ్య గారు వక్రిమమైన దృక్పథాన్నే అవలంబించారు. భారతీయుల కర్తవ్యం ఫాసిస్టు ప్రమాదాన్నెదిరించ డమేనని, అలా ఎదిరించడంలోనే మన స్వాతంత్ర్య సాధన ఇమిడియున్నదని కవి నిరూపించారు. పేరు పేనన యువకులను, యువతులను, అబాలగోపా లాన్ని ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించడానికి ఉద్బోధిం చారు. "భారతమ్మం" అనే గేయంలో పంచమాంగ దళ ద్రోహులను, నిజమైన దేశాభిమానులను గల తారతమ్యాన్ని చిత్రించారు. "సోదరి", "ఫాసిస్టుదురం తాలు" అనే రచనలప్రజలలో పాడడానికి వీలయ నట్లు వ్రాశారు.

రచనా విధానం గురించి ఒక్కమాట. కవి తన రచనకు వస్తువులుగా తీసుకున్న విషయా[illegible] వారినయినా ఉద్రేకపరచగలవు. కాని, [illegible] చిత్రించడంలో వినువారిని ఉద్రిక్తపరచే[illegible] పోయారు. "రక్తసూక్తం", "వైజాతీయ[illegible]" [illegible] కొంతవరకు తీస్తుంది. భాష [illegible] ఉన్నా, ప్రజలకోసం రాసే ఇలాంటి [illegible] లోటు వుండకూడదు. రంగయ్యగారు [illegible] కృషిలో ఈ లోటును పూర్తిచేస్తారని ఆ[illegible].

ఈ పుస్తకానికి [illegible] కవిగారు [illegible] కను గుర్తించి కొంత రాయాలనిపిస్తుంది. [illegible] మీద సుపరాకాపాలను అల్లడమే ప్రధా[illegible] గల భావకవులు, ప్రజల జీవన సమస్యల[illegible] కర్తమయే, భావలో చిత్రించే రచయితల[illegible] మెచ్చుకోగలరు? అందుచేతనే [illegible] వారు నేటి యువ రచయితల కృషిని [illegible] ల్పంలేదనో చప్పరించేస్తుంటారు. [illegible] జీవన సమస్యల నెదుర్కొని [illegible] సామాన్యం మర్దనకు లోయినప్పుడు [illegible] వాన్ని చూస్తే ఈ కవులకు ఎంతో [illegible] గదు. ఇటువంటివారిచే పత్రికలు [illegible] [illegible], యువకరచయి[illegible] రచనలను మరింత చేసుకోవడమే [illegible] హెచ్చరిక.

ఆహారసమస్యపై
బెంగాల్ - మలబార్ స్త్రీల ఆందోళన

బెంగాలు [illegible] కరువు [illegible] స్త్రీలలో బ్రహ్మాండమైన సంచలనం [illegible]. తమ భర్తలు, బిడ్డలు, [illegible] [illegible] చూస్తూ [illegible] [illegible] సమస్యను గురించి, [illegible] స్త్రీలు తమ ఆహార సమ [illegible] మధ్యతరగతిస్త్రీలతో కలిసి పని [illegible] చేస్తున్నారు.

స్త్రీల సంస్థలు

కమ్యూనిస్టు స్త్రీలు 6 నెలలక్రితమే కార్మిక స్త్రీల [illegible], మధ్యతరగతి స్త్రీలతో [illegible] ఆహార సమస్యను గురించి ఆందోళన ప్రారంభించారు. కలకత్తా "మహిళా [illegible] సమితి," అఖిల భారత మహిళా సంఘం, [illegible] 2000 సంతకాలతో మహజర్లు పంపారు. మధ్య తరగతి స్త్రీలుండే 2 ప్రదేశాలనుండి, కార్మికస్త్రీలుండే [illegible] ప్రదేశాలనుండి, కంట్రోలు ఆఫీసరువద్దకు స్త్రీ ప్రతి నిధులు రాయబారంగా వెళ్ళి, తాము నివసించే ప్రదేశా లలో చౌకడిపోల సంఖ్యను ఎక్కువ చేయాలని ఒత్తిడి తెచ్చారు. నావికులెక్కువగా నివసించే కెదియా [illegible] వెంకట్ల పేటలలో కూడా ఆందోళన సాగింది. [illegible] సముద్రాలమీద తమ భర్తలు మృత్యువుకు [illegible]లో వున్నప్పుడు, ఇక్కడ వారి భార్యలు, అక్కచెల్లెండ్రు, ముక్కుపచ్చలారని బిడ్డలు, ఆహార పదార్థాలు దొరక్క ఉపవాసాలు చేయవలసి వస్తోంది. చాలామంది స్త్రీలు కంట్రోల్ ఆఫీసరువద్దకువెళ్ళి, [illegible] కొన్ని చౌకడిపోలు తెరిపించాలని [illegible]. కావి, యీ రాయబారాలు, దెబ్బ తినవల్ల, [illegible]. ఇందువల్ల చాలామంది నిరా [illegible] కృంగిపోయారు. కావి, కమ్యూనిస్టులలో ఆశా [illegible] ఎప్పుడూ ఆరిపోదు.

జనవరి 24 సమావేశం

[illegible] తరువాత జనవరి 24 వ తేదీని కలకత్తాలో ఒక పెద్ద సమావేశానికి సన్నాహాలుప్రారం [illegible]. దీనికి [illegible] చాలా తక్కువైనప్పటికీ, పేదస్త్రీలు అసంఖ్యాకంగా వచ్చారు. చెట్లా మిస్త్రీ అనే పేటలో ఒక గుడ్డి వృద్ధురాలు 3 రోజులనుంచి తిండి లేక బాధపడుతూన్నప్పటికీ, ఉత్సాహంతో సమావేశా నికి హాజరయింది. మరొక స్త్రీ తన 2 నెలల శిశువును చేతులలో పుచ్చుకొని బయల్దేరింది. మరొక స్త్రీ తాను చౌకడిపోలోకొన్న బియ్యంలో ఎన్ని రాళ్లు, ఎంత తుక్కు ఉన్నదో చూపించడానికి వాటిని మూటకట్టు కొని వచ్చింది. వివిగివేసారిపోయి, దారీ - తెన్నూ గానని స్త్రీలు వేలకొద్దీవచ్చి ఊరేగింపులో చేరారు.

సింహపు ఆకలి

కావి, కొందరు భయస్థులు కూడా లేకపోలేదు. ఊరేగింపులో చేరితే సిపాయిలు తుపాకులతో కాల్చి వేస్తారని ఒక స్త్రీ విలపించింది. కావి, ఈ మాటలను ఇతరులెవరూ లక్ష్యపెట్టలేదు. మరియం బీబీ అను స్త్రీ యీ విధంగా జవాబిచ్చింది: "దేనికైనాసరే మనం తయారుగా వున్నాం. తుపాకులకైనా సరే, బెయొనెట్లకైనాసరే; మన ఆకలి సింహపు ఆక లివి మించింది. మన త్రోవలో ఏది కనబడినా సరే, దాన్ని మ్రింగివేదాం. నీ పాడు నోరు ముయ్యకపోతే నిన్నుకూడా మ్రింగివేస్తాం."

హజ్రా పేటలో

హజ్రాపేటలో లేబర్‌పార్టీ సభ్యులు కొందరు, కమ్యూనిస్టులు సాగించే ఈ ఆందోళనలో చేరవద్దని ప్రచారం చేశారు. కొందరు స్త్రీలు ఈ ప్రచారంలో పడ్డారు. వెంటనే కమ్యూనిస్టులు, తామెవరిపై నిర్బంధిం చుటలేదని, ప్రజలందరికీ తిండి సప్లయిచేయడమేతమ లక్ష్యమని, స్పష్టంగా తెలియజెప్పారు. ఈనిష్కప ట వాక్యాలు విని అనేకమంది ఊరేగింపులోచేరారు.

గర్చా పేటలో

గర్చాపేటలో ఎక్కువమంది ఇండ్లలో నౌకరీచేసే స్త్రీలు. వీరికి నెలకు 6 రూ. కంటె ఎక్కువ ఎవరూ యివ్వరు. దీనితో ఆకలి చల్లార్చుకోవడం మెలాగు? కనుకనేచాలామంది స్త్రీలు సమావేశానికి తండోప తండాలుగా వచ్చారు. ఈ విధంగా జనవరి 24 వ తేదీ సమావేశానికి రకరకాలైన స్త్రీలు హాజరయారు. కావి వీరందరినీ ఆకలిబాధ దగ్గరకు చేర్చింది.

మరియం బీబీ

సభలో ఉపన్యాసానికి మరియం బీబీ లేచింది. ఒక్క అక్షరం ముక్కకూడా ఆమెకు రాదు. ఆరోజు వరకూ ఘోషాలోనే ఉండేది. తన యిరుగు పొరుగు వారినికూడా మాటేడికాదు. అట్టి స్త్రీ, కలకత్తా మహా నగరంలో, విద్యాధికుల సమూహంమధ్య విలబడి మాట్లాడడమా! కాని ఒక్క నిమిషంలో ఆమెలోని సిగ్గు, భయం, ఎగిరిపోయాయి. ఆకలివల్ల కలిగే బాధను అందరికీ అర్థమయే సులభమైన భాషలో వర్ణిం చింది. వచ్చిన ప్రేక్షకులు ఆహార పదార్థాల సమస్య ఎంతతీవ్రమైనదో తెలుసుకున్నారు. అటుపై మరియం బీబీ ధనవంతుల్ని, కొన్ని ప్రశ్నలడిగింది. "పేద ప్రజలకు మీరు సహాయంచేసి, తిండి పరవరా అయ్యే ట్లు తోడ్పడుతారా? లేక మేము ఆకలితో మాడి పరలోకయాత్ర సాగిస్తుంటే చూస్తూ ఊరుకుంటారా?"

ఈ సమావేశమొక విజయం అని చెప్పాలి. అనేక పేటలలో ఉన్న స్త్రీలు ఇట్లుఇట్లుగా పార్టీ కార్యాలయా నికి వచ్చి, కార్యక్రమంకొరకు ఉవ్విళ్ళూరుతున్నారు.

దినాజ్‌పూరు

దినాజ్‌పూరు స్త్రీల చరిత్రలో జనవరి 22 వ తేదీ ప్రధానమైనది. 300 కుటుంబాల స్త్రీలు, ఆరోజున జిల్లాకలక్టరుబంగళాకుపెద్ద ఊరేగింపుతోవెళ్లారు. "మా పేటలలో ఆహారడిపోలు తెరవాలి!" "అధికారాల[illegible] పరిశిస్తుంది!" "[illegible]" "ప్రజలకి తిండి కావాలి!" [illegible] నినాదాలు మిన్నుముట్టాయి.

కలక్టరు బంగళాకు వీరంతా చేరుకొనేసరి[illegible] అధికారి దొడ్డిత్రోవను ఎక్కడికో పారి[illegible] కొంతసేపైన తరువాత, "[illegible]" [illegible]దంటూ నౌకరు చెప్పారు. ఇది అబద్ధమ[illegible] కావి, స్త్రీలు కలక్టరు భార్యనైనా చూడాలని [illegible] కావి, ఆమెకూడా అందుకు నిరాకరించింది. [illegible] గిన నాలుగురోజులకు కలక్టరు ఒక లాబు [illegible] అందులో తాను జబ్బుగా ఉన్నందున చూడ[illegible] వనీ, కొన్నాళ్ళయిన తరవాత చూస్తానని [illegible] తెలిపారు. ఈ ఘటనవల్ల దినాజ్‌పూరు స్త్రీలు [illegible] పొందలేదు. "మొన్నటిసారి 800 మంది[illegible] వెళ్ళాం. ఈసారి 3000 మందిమి వెళ్తాం. [illegible] కలక్టరు నిరాకరించలేడు." అనిదీక్షపూనారు.

మలబారులో

ఆహారసమస్యను గురించి ఆలోచించే [illegible] జనవరి 30 వ తేదీని వల్లువనాడ్ తాలూకా స్త్రీలు [illegible] కరా అనేచోట సమావేశమయారు. [illegible] మహిళా సంఘకార్యదర్శి, కృష్ణవేణ్యసతి సమా[illegible] నికి అధ్యక్షురాలు. వివిధచోట్లనుండి సుమారు 300 మంది స్త్రీలు వచ్చారు. ఘోషా పద్ధతిలో [illegible] పోయిన మహమ్మదీయ స్త్రీలు, నంబూద్రి స్త్రీలు, కూడా సమావేశానికి వచ్చారు. తాలూకా ప్రజలంద రికి తగినన్ని ఆహారపదార్థాలు సప్లయి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది. స్త్రీలందరూ ఆహారకమిటీలను నిర్మించుకొని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలసిందని మరొకతీర్మానం గావించబడింది.

తాలూకా మహిళాసంఘానికి అనుబంధించి [illegible] దేశీ గ్రామసంఘాలు 11 ఉన్నాయి. 7 [illegible] లాలు ఆహారసమస్యపై ప్రచారం చేస్తూ [illegible] న్నారు. తాలూకా మొత్త మీద ఎంతవరకు [illegible] కావాలో వీరు యింటింటికి వెళ్ళి లెక్కలు తీసుకొం టున్నారు. ఈ వుద్యమానికి పై మహాసభ ఎంతో ప్రోత్సాహం యిచ్చింది.

ఈ అక్రమాలకు అంతులేదా?

తూర్పు గోదావరిజిల్లా రైతుసంఘ సాధారణ సభ్యుల కార్యవర్గ సమావేశం 18-2-43 వ తేదీ రాజమండ్రిలో [illegible] కార్యాలయంలో సమావేశమయ్యారు. సమావేశం జరుపుకొనుచుండగా, సర్కిలు ఇన్‌స్పెక్టరు, సబ్ ఇన్‌స్పెక్టరు, సి. ఐ. డి. [illegible] కొంతమంది పోలీసులు ఆఫీసు [illegible] తిన్నారు. మినిట్సు తీసు [illegible] సభ్యుల అందరిని సోదాచేశారు. [illegible] తిరిగి యిచ్చివేసి, [illegible] ప్రకారం పనిచేయకూడదన్నారు. [illegible] చదివెళ్లలోగాని ఎన్నికలు [illegible] ప్రయత్నిస్తే తీవ్రచర్యలు తీసుకోబడు తున్నారు. అందువల్ల ఎన్నికలు ఆగిపోయాయి.

కమ్యూనిస్టు నాయకుల అరెస్టులు

[illegible] 15 వ తారీఖున విశాఖపట్టణం జిల్లా, [illegible] తాలూకా, నాగులపల్లి గ్రామంలో, తాలూకా [illegible] ఏర్పాట్లు జరిగాయి. [illegible] ఫాసిస్టులకు [illegible] యుద్ధం జరుగుతున్న సమయంలో [illegible] కార్యక్రమాన్ని వివరీకరిం [illegible] ఆశించారు.

[illegible] తారీఖున తెల్లవారేసరికల్లా సర్కిల్ ఇన్‌స్పెక్టరు పదిమంది పోలీసులతో, సభజరిగే చోటికి వచ్చారు. గ్రామస్థులెవ్వరూ సభకు రాకూడదని [illegible] సభకధ్యక్షులైన జొన్నలగడ్డ [illegible] వై. విజయకుమార్, కె గోవిం [illegible] వెంకటేశ్వర్లుగార్లకూ 144 సెక్షను జారీ చేశారు.

[illegible] తెలియజేసి 144 వ సెక్షను రద్దు [illegible] మన కామ్రేడ్లు [illegible] ప్రయత్నం వ్యర్థం.

144 వ సెక్షను గురించి ఆలోచించుకోటానికి [illegible] ఇంట్లో సమావేశమయ్యారు. [illegible] పోలీసులు వచ్చి, ఇంట్లోకూడా సమావేశమవటూ [illegible] రామలింగయ్య, విజయకుమార్, [illegible] వెంకటేశ్వర్లుగార్లను అరెస్టు చేశారు.

కర్నూలు జిల్లాలో రైతుల పరిస్థితులు — కమ్యూనిస్టుల కృషి

రాయలసీమలో ఎంతో మంది బీదప్రజలు తిండి లేక అలమటించిపోతున్నారు. యీ భయంకర క్షామ [illegible] - ప్రభుత్వోద్యోగస్థుల [illegible] ప్రజలకు మరింత కష్టాలను [illegible]

[illegible] కర్నూలు జిల్లా, కంభం తాలూకా [illegible] ఆర్. శ్రీష్ణనాయుడు పంపిన [illegible] వల్ల వ్యక్తంగా తెలుస్తాయి. ఇతర [illegible] పరిస్థితులిదే మాదిరిగానున్నాయి.

రిపోర్టు

3-2-43 న కొమరవోలు వెళ్లాను. ఈ ఊళ్లో [illegible] పొట్టగడవని నాలుగువందల మంది కూలీలున్నారు. పనులు దొరుకుతలేవు. నాలుగైదు రోజులు [illegible] వరిచే మూడణాలు దొరకటం [illegible] అరణ్యులు పెట్టే జీవనం గడుపుకోవా [illegible] ధాన్యం దొరకడంలేదు. ఈగ్రామంలో [illegible] దగ్గరనుంచి [illegible] పదిపుట్లు జొన్నలు గిద్దలూరు [illegible] మళ్ళీ యీ మధ్యకూడా అలాగే తీసు [illegible] చేశారు కాని [illegible] కలవెళ్ళి యిక్కడే అమ్మించు [illegible] పంటకూడా యీయేడు అక్షరంకొదే వండింది.

[illegible] సాయంత్రం గోపాలపల్లె వెళ్ళాను. [illegible] పంటలు సరిగా పండలేదు. కూలీలు [illegible]

[illegible] రాజుపాలెం వెళ్ళాను. పంటలు [illegible] పండలేదు. కూలీలకు పనులులేవు. త్వరలో [illegible] మాదిరి పోతారు.

5 వ తారీఖున యస్. బయనపల్లె వెళ్ళాను. ఈ వూళ్లో 108 కుటుంబాలు. జనాభా 624. ఇందులో 25 కుటుంబాలు మినహా మిగిలిన వారంతా గింజలు కొనుక్కొని బ్రతకాల్సినవారే. ఈ వూళ్లో జొన్నలు 80 పుట్లు (తూము 24 శేర్లు) కొర్రలు వగైరా 80 పుట్లూ పండుతాయి యీ ధాన్యం ఆ గ్రామస్థులకు సరిపోదు. మరోచోటినుంచి ధాన్యం సప్లయి చేయాలి

6 వ తా॥ బురుజుపల్లె వెళ్ళాను. ఈ వూళ్ళో నాల్గో తారీఖున 82 కొట్టాలు కాలిపోయాయి ఉంటానికి ఇళ్లు లేక చెట్లనీడలను నివసిస్తున్నారు. కలప వగైరా సాయంచేయాలని అర్జీ పెట్టుకున్నారు. వీరికి కలప సహాయం చేయకపోతే చెట్లనీడలే గతియౌతాయి

7 వ తా॥ కృష్ణంశెట్టిపల్లి వచ్చాను. యీ ఊళ్లో జనాభా 1706. కుటుంబాలు 388 ఉన్నాయి. కుటుంబ పోషణ జరుపుకునే కుటుంబాలు వందఉన్నాయి మిగిలిన 288 కుటుంబాలూ కూలిమీదే ఆధారపడాలి గింజలు చాలక యీ ఊళ్లో యున్న కుటుంబాలు కొట్టుకలాడుతుంటే 5 వ తా॥ డిప్యూటీ కలెక్టరూ, తహశీల్దారుగార్లు వచ్చి 60 బస్తాల ధాన్యం గిద్దలూరుకు తీసికెళ్ళారు. బీదవాళ్ళు కాపోయి మొత్తుకున్నా వీళ్ళ మొరలు వినిపించుకోనేలేదు. యీఊళ్లో కిరోసిన్ దొరక్కకూడా ప్రజలు అవస్థపడుతున్నారు.

ఇలాగే అన్ని తాలూకాల్లోనూ తీవ్రమైన కరువు తాండవమాడుతోంది. పెసర, అలసందు, కంది, మిర్చి, పత్తి, ఆముదం, మొదలైన పంటలుకూడా పండలేదు కంట్రోలు రేట్లు నామమాత్రానికే ఉన్నాయి కాని అంగడిలో ఆ ధరకు సరుకులు దొరకటంలేదు

యీ దొంగ వ్యాపారాన్నీ, ఉద్యోగస్థుల అనర్థదాయకమైన పనుల్నీ వెంటనే ఆపివేయకపోతే పరిస్థితులింకా భయంకర రూపం దాలుస్తాయి.

రైతులపై గ్రామోద్యోగుల దాడి — పాముర్తిలో

రైతు సంఘాల్లో చేరుతున్న గశికవారిపల్లె రైతులను పాముర్తి గ్రామోద్యోగులు అనేక విధాల బెదిరిస్తున్నారు. ఎన్నో యిబ్బందులు కల్పిస్తున్నారు.

నల్లెపల్లెలా తిరిగి శిస్తులు వసూలుచేసే గ్రామోద్యోగులు రైతుల్నందరినీ ఇళ్ళకురప్పించుకొని శిస్తులు కట్టినా రశీదు లివ్వకుండా వేధిస్తున్నారు.

బెజవాడ బియ్యపుడిపోలవద్ద వాలంటీర్ల కృషి

గతవారం ప్రజాసామాన్యం. ముఖ్యంగా డిపోల వద్ద బియ్యం కొనుక్కునే బీద ప్రజలు. కమ్యూనిస్టు వాలంటీర్ల కృషికి ఎంతో సంతోషించారు. ఇదివరలో ప్రజలు తొక్కుకుంటూ, నెట్టుకుంటూన్నప్పుడు, డిపో గుమాస్తాలు నెమ్మదిగా కొలవడంవల్ల ఉదయం 12 గంటలూ, సాయంత్రం 6-30 గంటలూ దాటిపోయేది. కాని, నేడు వాలంటీర్లు పంక్తులలో నిలబెట్టడంవల్ల కొలత 1½ గంటలలో పూర్తి అవుతోంది ఉదయం 10½ గంటలకే కొలత పూర్తి అవుతోంది.

పూర్వంకంటె చాల ఎక్కువమంది ప్రజలు

అంతేకాదు షాపులాటకు తట్టుకోలేని మధ్య తరగతి ప్రజలు నేడు యీనాడు డిపోలవద్ద బియ్యానికి మూగుతున్నారు. బజారురేటు శేరుకి 0-4-0 అయితే డిపోలవద్ద ॥ 2-6 మాత్రమే అయితే అమ్మకటకు నిర్ణయించబడిన్న కోటాను మాత్రం ఎక్కువచేయడం లేదు. అందువల్ల ఇంచుమించు ప్రతి డిపో వద్ద (మొత్తం అయిదు డిపోలున్నాయి) ఒక పర్యాయమైనా గలభా జరుగక తప్పడంలేదు

కమిటీకి తగినంత స్టాకులేదు

జనవరిలో చౌకడిపోల కమిటీకి సుమారు 13,000 రూపాయలు వసూలయింది. చాలమంది వర్తకులు ప్రజలనుండి ధాన్యపువన్ను వసూలుచేసికూడా, కమిటీకి చెల్లించడంలేదు. కాబట్టి, పైరాబడి ప్రకారం నెలకు 3000 బస్తాలు మాత్రమే అమ్మబడుతున్నాయి. కాని, ప్రజలకు ఎక్కువ బియ్యం కావలసి వస్తోంది రోజుకు 100 బస్తాలకంటె ఎక్కువ అమ్మే స్థితిలో కమిటీలేదని జవాబు చెబుతున్నారు కాబట్టి, ప్రజలనుండి పన్నుగా వసూలుచేసిన షావుకార్లంతా ఆ ధనాన్ని కమిటీ చెల్లించివేస్తే, సుమారు రు. 20 000 వసూలై, రోజుకు 140 బస్తాలచొప్పున అమ్మవచ్చును. ప్రజలనుండి వసూలుచేసే ధాన్యపు పన్నును సక్రమంగా డిపోల కమిటీకి చెల్లించకపోవడం, ప్రభుత్వం డిపోలకు ఎట్టి ధనసహాయం చేయపోవడం, మూలాన కమిటీకి తగినంత స్టాకులేదు. కనుకనే, డిపోలలో అమ్మవలసిన కోటా మొత్తం ప్రజల సంఖ్య కనుగుణ్యంగా పెరుగుటలేదు. కనుక అధికారులు యీ విషయమై తగిన శ్రద్ధ తీసుకొనవలసియుంది.

కమిటీకి చేసిన సూచనలు

డిపోలవద్ద పొందిన అనుభవాలతో, వాలంటీరు దళంవారు యీ క్రింది సూచనలను 12 వ తారీకున జరిగిన కమిటీ సమావేశం ముందుకు పెట్టారు:—

1. ధాన్యపు పన్ను వసూలుచేసి కమిటీకి యివ్వని వర్తకుల పేర్లు ప్రభుత్వాధికారులు ప్రకటించాలి.
2. రేషనింగ్ (కార్డు) పద్ధతిని అమలు పరచాలి.
3. మరికొన్ని డిపోలు తెరవాలి.
4. బియ్యం కోటాలను అన్ని డిపోలకు సక్రమంగా అందజేయాలి.
5. డిపో గుమాస్తాలకు కనీస జీతం రు 30 ఉండాలి.
6. చిల్లర యితరులకియక, డిపోల నిమిత్తమే ఉంచాలి.
7. గవర్నరుపేట డిపోలో మిల్లు బియ్యం అమ్మించాలి.

కమిటీ సమావేశం సాయంత్రం 6 గంటలకు బదులు 7-30 కు ప్రారంభమయింది. ఒకే విషయంపై (గవర్నరుపేటడిపోలో దంపుడు బియ్యం ఉండాలా, లేక మిల్లు బియ్యమా.) 3 గంటలు చర్చించి, అంతా భోజనాలకు వెళ్ళిపోయారు. దరిమిలాను పై డిపోలో మిల్లుబియ్యమే ఉంచారు.

గాంధీనగరం డిపో

ఇక్కడఉన్న గుమాస్తాలు యిద్దరు గత మూడు నాలుగు నెలలుగా స్త్రీ పురుషులపై జబర్దస్తీగా ప్రవర్తించు తున్నారు. తమ స్నేహితులకు, యిష్టమైన వారికి, మొదట బియ్యం ఎంతైనాయిచ్చి పంపుతున్నారు. అంతేకాదు. తమకు "పంచమాంగదళం"గా కొందరిని తయారుచేసి ఉంచుకున్నారు. బియ్యం ఉన్నా సరే లేవని తలుపులు మూసి వెళ్ళిపోయేవారు. లోపల వున్న బియ్యం ఎక్కడికి అంతరార్ధన మయేవో ఎవరికీ తెలియదు. తక్కువ కొలతలు కొలిచి, 108 శేర్లు రావలసింది 105 శేర్లు చేయడం; కమిటీకి మాత్రం 108 శేర్లకు మాత్రమే లెక్కచూపడం; స్త్రీలను ఎగతాళిచేయడం - మొదలైన అక్రమాలు గాంధీనగరం డిపోలో ఎక్కువైపోయాయి. వాలంటీర్లువచ్చి ప్రజలను పంక్తులుగా కూర్చోబెట్టడం వల్ల, పాపం వీరి ఆదాయమంతా మట్టిపాలవుతోంది. అందువల్ల గుమాస్తాలు వాలంటీర్లను బూతులు తిట్టడం, తలబికునుగా సమాధానాలు చెప్పడం, తమ ప్రాపులోవున్న 50 మందిచే గలభాచేయించడం, కొందరిచే త్రాగించి వాలంటీర్లను తిట్టించడం, కొట్టించడం, జరుగుతూంది ఈ సంగతులన్నీ కమిటీకితెలియజేశాం. కమిటీ సెక్రటరీ గుమాస్తాలకు వార్నింగు యిచ్చారు. 17వతారీకున వాలంటీర్ల సహకారంతో పనిచేస్తామనీ, రోజుకు 25 బస్తాలు చొప్పున అమ్ముతామనీ, గుమాస్తాలు అంగీకరించారు కాని, 18 వ తారీకున మళ్ళీ పార్టు ప్రారంభించారు. ఉదయం 10 బస్తాలు. సాయంత్రం 11 బస్తాలు మాత్రమే అమ్మి, లోపల మరొక 4 బస్తాలున్నప్పటికీ లేవని బుకాయించారు. కాని తరువాత మరిసి 19 1శేరు చొప్పున 20 మందికి మాత్రం కొలిచి, బియ్యం ఐపోయాయని 5-30 గంటలకు డిపో మూసివేశారు. సుమారు 200 మంది స్త్రీలు ఎండలో ఎంతో సేపటి నుంచి కాచుకొని కూర్చున్నారు డిపోలో బియ్యం ఉన్నాయి, కాని ఆ గుమాస్తాల హృదయం మానవ హృదయం కానట్లుంది. వాలంటీర్లు యీ ప్రజలందరినీ వెంటపెట్టుకొని, కమిటీ కార్యదర్శి యింటికి వెళ్ళారు, కాని, ఎంతసేపు కూర్చున్నా ఆయన దర్శన భాగ్యమే లభించదు. చివరకు, రాత్రి సుమారు 9-30 గంటలకు ఇంటికి వచ్చారు. జరిగిన తంతు అంతా ఆయనకు వివరించాము మరునాడు తాను విచారించి డిపో గుమాస్తాలపై చర్య తీసుకుంటానని ఆతడు వాగ్దానం చేశారు. వెంటనే బియ్యం కొలిపించడానికి తనకు అధికారం లేదన్నారు. వాలంటీర్లు వెంటనే ఒక బస్తా బియ్యం కొనితెచ్చి, కంట్రోలు రేటు ప్రకారం వచ్చినవారందరికీ కొలిచి, రాత్రి 11 గంటలకు అందరినీ పంపించారు.

—కామ్రేడ్ టి. వెంకటేశ్వరరావు

ఇవీ - అవీ

దొంగ వ్యాపారాన్ని పట్టుకున్నారు

వెలుగోడునుంచి ఒక నూలు వ్యాపారస్థుడు ఐన గానివల్లె స్టేటుకు 6 బస్తాల ధాన్యం రాత్రిపూట రహస్యంగా తీసుకుపోతుంటే మన కామ్రేడ్స్ పట్టుకున్నారు ఆ ధాన్యాన్ని కంట్రోలు రేటు ప్రకారం స్టోర్సుకు అమ్మారు.

కమ్యూనిస్టు పార్టీ ఫండుకు జనపకోత

ఈనెల 14 వ తారీకున గుంటూరు జిల్లా పచ్చల తాడిపర్రు గ్రామ యువకులు 3 యకరాల జనుము కోసి అయిదు రూపాయలు సంపాదించి కమ్యూనిస్టు పార్టీకి విరాళం యిచ్చారు. యీ కార్యక్రమంలో 20 మంది పాల్గొన్నారు.

జూపూడిలో - రైతులూ, కూలీలూ 93 రు కలిసి 9 యకరాల్లో కోతకోసి 25 రూపాయలు పార్టీకి విరాళమిచ్చారు.

పై రెండు గ్రామాల్లోనూ కార్యక్రమంలో పాల్గొన్న వారంతా ఉత్సాహంతో ఊరేగింపులు జరిపారు.

వెలుగోడులో కో-ఆపరేటివ్ స్టోర్సు

వెలుగోడులో కమ్యూనిస్టుల కృషి ఫలితంగా కో-ఆపరేటివ్ స్టోర్సు ప్రారంభించబడింది 2500 రూపాయల షేర్లు వేయబడారు. రైతుల దగ్గరనుంచి స్టోర్సుకుగాను 10 పుట్ల ధాన్యం వసూలు చేశారు. ఇంకా వసూలౌతోంది. స్టోర్సువల్ల కల్గే లాభాన్ని రైతులంతా గుర్తించి అభిమానం చూపుతున్నారు.

"జమీన్ రైతు"లో వచ్చి అబద్ధాలు

గుంటూరు జిల్లా దోనేపూడి గ్రామంలో రైతు సంఘంలో సభ్యులుగా చేరినవారంతా బలవంతాన చేర్పించబడ్డారని జమీన్ రైతులో వచ్చి అబద్ధాలు ప్రకటించారు దీనిమూలంగా "జమీన్ రైతు" ఎలాంటి కుటిల ప్రచారాని కొడిగట్టుతోందో స్పష్టమౌతోంది. మేము మా బుద్ధిపూర్వకంగానే, రైతు సంఘాల అవసరాన్ని గుర్తించే రైతు సంఘాల్లో చేరామని దోనేపూడిలోని 17 మంది రైతులు ప్రకటన పంపించారు.

మంచికలపూడిలో కిరసనాయిల్ సప్లయి

మంచికలపూడి గ్రామంలో 5 మందికి కిరసనాయిల్ లైసెన్సులు ఉన్నవి. మొత్తం 18 డబ్బాలు నెలకు వచ్చుచున్నవి. ఈ డబ్బాల మొత్తం మంచికలపూడి గ్రామానికి సరిపోవును. కాని వర్తకులు యితర గ్రామాలవారికి పోయుటచేత ప్రజలకు చాలక, అల జడి బయలుదేరినది. వెంటనే పార్టీ మెంబర్లు, వాలంటీర్లు దగ్గిరవుండి, గ్రామములో జనులందరిని వరుసగా నిలబెట్టి, ఒక్కొక్క దుకాణంవద్ద అల్లరిలేకుండ అందరికీ పోయించినారు. అప్పటినుండి షాపులు, దుకాణదారులు పార్టీ సభ్యులదగ్గిరకు వచ్చి మీరేవచ్చి పోయించవలెనని కోరుచున్నారు. 11 వ తేదీన 200 యిళ్ళకు సక్రమముగా కిరసనాయిల్ పోయించటమైనది. గ్రామములో రేషనింగ్ కార్డులు యిచ్చుటకు లెక్కలు తయారుచేసి యీసారి కిరసనాయిల్ వచ్చిన వెంటనే రేషనింగ్ ప్రకారం పంపకం జరుపుటకు యేర్పాట్లు చేస్తున్నారు.

హైదరాబాదు సంస్థానంలో నూతన చైతన్యం

కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు

హైదరాబాదు సంస్థానం స్వదేశ సంస్థానాల్లో కెల్ల వైశాల్యంలోను, జన సంఖ్యలోను పెద్దది. జన సంఖ్య సుమారు 170 లక్షలు. అందులో సుమారు సగంమంది ఆంధ్రులు. మిగతా సగం మహారాష్ట్రులు, కన్నడులు. మొత్తం 17 జిల్లాలలో 9 జిల్లాలు ఆంధ్ర జిల్లాలు. 5 మహారాష్ట్ర జిల్లాలు. 3 కన్నడ జిల్లాలు. సంస్థానాన్ని, పరిపాలనా విధానాన్నిబట్టి, మూడు భాగాలుగా విభజించవచ్చు (1) సంస్థానప్రభుత్వంయొక్క ప్రత్యక్ష పరిపాలనక్రింద ఉన్న భాగాన్ని 'ఖల్సా' ప్రాంత మంటారు. దీనిలో ముక్తాదార్లుకూడా ఉన్నారు. వీరు అడవి భూములను ప్రభుత్వంవద్ద నుండి చవుక శిస్తుమీద తీసుకొని, రైతులకిచ్చి పేద్యం లేనికొచ్చి వారిని వేధించుకు తింటూ ఉంటారు. బ్రిటిషు ఇండియాలో జమీందార్లవలెనే, ఇక్కడ దేశముఖులు, దేశపాండ్యాలు ఉన్నారు. కాని ఇప్పుడు వారికి శిస్తు వసూలుచేసే హక్కులేదు ప్రభుత్వమే శిస్తును వసూలుచేసి, దానిలో కొంతభాగం వారికిస్తుంది.

జాగీరుదార్లు

(2) జాగీరుదార్లున్నారు. వీరిలో కొందరికి పెద్ద జాగీరులు ఉన్నవి. కొన్ని జాగీర్లకు ప్రత్యేక కోర్టులు, [illegible] ఉన్నవి. జాగీర్లు స్వదేశసంస్థానంలోని స్వదేశ సంస్థానాలు. జాగీర్లలో పరిపాలన ఎంత ఘోరంగా ఉండేది, ఈమధ్య వెలువడిన రైతాంగ సంస్థాధీశుని ఫర్మానావల్ల తెలుస్తుంది. జాగీరుదార్లు [illegible] పట్టణంలో కూర్చొని విలాసంగా కాలం గడుపుతూ, పరిపాలన ఇతరులమీద వదలుతున్నారనీ, ప్రపంచం మారిపోతున్నదనీ, ఏమి జరుగనున్నదో ఎవరూ చెప్పలేరనీ, ఇంకా కొద్ది అవకాశం మాత్రమే ఉన్నదనీ, జాగీరుదార్లు త్వరగా తమ జాగీర్లకుపోయి పాలన చక్కబెట్టుకొమ్మనీ సంస్థానాధీశుడు జాగీరుదార్లను ఆ ఫర్మానాలో హెచ్చరించాడు. (3) ఇంతేగాక, స్వదేశ సంస్థానాధీశుని స్వంత ఖర్చులకు కొంత భూభాగం ప్రత్యేకించబడింది. దీన్ని [illegible] అంటారు. ఇది స్వదేశ సంస్థానాధీశుని ప్రత్యక్ష పరిపాలనక్రింద ఉంటుంది.

ప్రజలకు ఎట్టి పౌరసత్వ హక్కులు, ప్రజాస్వామిక హక్కులు లేవు. బహిరంగ సభలు పెట్టుకోడానికి, సంఘ సమావేశాలను జరుపుకోడానికి అనుజ్ఞను పొందాలి. ప్రజలచే ఎన్నుకోబడిన స్థానిక స్వపరిపాలన సంస్థలు (పంచాయితీలు, మున్సిపాలిటీలు, జిల్లాబోర్డులు) గాని, కేంద్రి శాసన సభగాని లేవు. జమీందారీ యుగం ఎలా ఉండేదో తెలుసుకోవడానికి హైదరాబాదు సంస్థానంచూస్తే సరిపోతుంది.

ఇట్టి పరిస్థితుల్లో కమ్యూనిస్టులు వారి సానుభూతిపరులు ప్రజాసేవ చేయడం ఎంత కష్టంగా ఉంటుందో ఊహించవచ్చు.

ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం

కామ్రేడ్స్ తెలంగాణా ప్రాంతంలో 7 ఫాసిస్టు వ్యతిరేక బహిరంగసభలు పెట్టారు. సుమారు 10,000 మంది ప్రజలు మీటింగులకు వచ్చారు. హైదరాబాదు పట్టణంలో పెట్టిన బహిరంగ సభకు 2000 మంది హిందువులు, మహమ్మదీయులు హాజరయ్యారు. ఇంక ఎన్నో బహిరంగ సభలు జరుపుకోవడానికి అనుజ్ఞ కోసం దరఖాస్తులు ప్రభుత్వానికి పెట్టబడినాయి. కాని ఇంతవరకు ప్రభుత్వం అనుజ్ఞ యివ్వలేదు, పైదాన్ని బట్టి ఎటువంటి రాజకీయ హక్కులులేని హైదరాబాదు సంస్థాన ప్రజల్లోగూడా ఫాసిస్టు వ్యతిరేక ప్రచారం ఎంత ఆకర్షణీయంగా ఉందో తెలుస్తుంది. ప్రజలను ఫాసిస్టు వ్యతిరేక పోరాటంలోకి తీసుకురావడానికి ఫాసిస్టు వ్యతిరేక ప్రచారమే చాలదు. బ్రిటిషు ఇండియాలో జాతీయ ప్రభుత్వం కొరకు, దేశ రక్షణ కొరకు, హిందూ - ముస్లిమ్ ఐక్యత నిర్మించబడుతుంది. హైదరాబాదు సంస్థానంలో ప్రజా మంత్రివర్గం (Peoples cabinet) కొరకు, దేశ రక్షణకొరకు, హిందూ ముస్లిం ఐక్యత నిర్మించబడుతున్నది. సంస్థానంలో మహమ్మదీయులు 100కి 10 మంది. ఈసంస్థానంలో పరిపాలకుడు మహమ్మదీయు డగుటవలన, సగము ఉద్యోగాలకు పైగా మహమ్మదీయుల కియ్యబడుటవలన, 'మజిలిసి ఇత్తెహాదుల్ ముసిల్మీన్' (ముస్లిమ్ లీగు) యొక్క ప్రచారంవల్ల, సంస్థాన ప్రభుత్వం తమ దేనని మధ్యతరగతి మహమ్మదీయులు భావిస్తారు. ఇప్పుడు సంస్థాన ముస్లింలీగు హైదరాబాదు సంస్థానం స్వతంత్ర రాజ్యం (ఆజాద్ హైదరాబాదు) చేయబడాలనే నినాదం ఇచ్చింది. దీని ప్రకారం సంస్థానాధిపతిమీద బ్రిటిషు పెత్తనం తొలగుతుంది గాని, ప్రజలకు ఎట్టి హక్కులుండవు ఇట్టి పరిస్థితులలో హిందూ-ముస్లిమ్ ఐక్యత తీసుకురావడం ఎంత కష్టమో గ్రహించవచ్చును. ఈసంస్థానంలో ప్రత్యేక పరిస్థితులను బట్టి కొత్త ఎత్తుగడలను కామ్రేడ్స్ అవలంబిస్తున్నారు.

కొత్త ఎత్తుగడలు

1. ప్రజామంత్రివర్గంలో సంస్థాన ముస్లిమ్‌లీగు ప్రతినిధులకు సగంస్థానాలు, ఆంధ్రమహాసభ, మహారాష్ట్ర మహాసభ, కన్నడమహాసభల ప్రతినిధులకు మిగతా సగం స్థానాలు,
2. ఉద్యోగాల్లో సగం మహమ్మదీయులకు, మిగతా సగం హిందువులకు.
3. తెలుగు, మరాఠి, కన్నడ, భాషలు ఆయా ప్రాంతాల్లో ఉర్దూతోపాటు కోర్టు భాషలుగా ఉంటాయి.
4. సంస్థానంలోని వివిధ జాతుల, తెగల, నాగరికతలు, మతాలు రక్షించబడాలి.
5. రైతుల, కూలీల, కార్మికుల, చిన్న ఉద్యోగుల, విద్యార్థుల, కనీస కోర్కెల కోసం పాటుబడుట.

ఈ పై కార్యక్రమాన్ని ఆధారంగా చేసుకొని హిందూ, మహమ్మదీయ కామ్రేడ్స్ విరివిగా ప్రచారం చేస్తున్నారు. మహమ్మదీయ ప్రజాసామాన్యం గూడ ఈ కార్యక్రమం మీద ఆకర్షింపబడుతున్నది. అందువలన ముస్లిములీగ్ పత్రికఅయిన "రహబరుదక్కను", కమ్యూనిస్టులు త్రాగుబోతులనీ, ముండల ముఠాకోరులనీ, వ్యక్తిదూషణ మొదలు పెట్టింది. పాపం! ఆ పత్రిక ఊహించిన దానికి విరుద్ధంగా జరిగింది. కామ్రేడ్స్ దానికి జవాబుగా, కమ్యూనిజం ఎలా సర్వజనులకు సౌఖ్యప్రదమైన పద్ధతో, ఆసమాజంలోనే ఎలావ్యభిచారం నిర్మూలింపబడి, నిజమైన ప్రేమకు అవకాశం ఏర్పడుతుందో, ప్రతికా ముఖాన ప్రకటించుతున్నారు. హైదరాబాదులో మధ్యతరగతి యువకుల్లో చక్కని సంచలనం గలిగింది. ఎక్కడ చూచినా దీన్నిగూర్చిన చర్చలే!

ఆంధ్ర మహాసభ

కామ్రేడ్స్ రాజకీయప్రచారం చేయడమేగాక, ప్రజలను, వారిదైనందిన కష్టాలను పోగొట్టుటకు ప్రజా సంఘాలగ ఏర్పరచుతూ, జాతీయైక్యతను పునాదినుండి నిర్మిస్తున్నారు. అట్టి ప్రజాసంఘాలలో తెలంగాణా ప్రాంతంలో ఆంధ్రమహాసభ ఒకటి. ఆంధ్ర మహాసభ సుమారు 20 సం॥ క్రితం, ప్రధానంగా ఆంధ్ర నాగరికతను, భాషను అభివృద్ధిచేయడానికి ఏర్పరుపబడింది. తరువాత క్రమంగా తెలంగాణా ప్రాంతంలోని ప్రజల కష్టాలను పోగొట్టడానికి, వెట్టి చాకిరిని పోగొట్టడానికి పన్ను ఈ సంఘంద్వారా పెట్టబడేవి. సుమారు 4 సం॥ నుండి కామ్రేడ్లు ఈ సంస్థద్వారా రైతుల కూలీల, తదితర ప్రజాసామాన్యపు దైనందిన కష్టాల నివారణ కోసం కృషిచేస్తున్నారు. ప్రాథమిక సభ్యులను చేర్చి వివిధ కమిటీల నేర్పరచి, దానికి ఒక నిర్మాణరూపమిచ్చారు ఈ సంఘంయొక్క ప్రాథమికసభ్యుల సంఖ్య 10,000. దీనిక్రింద 60స్థానిక కమిటీలున్నవి. ఇదివరకు ఈ సభలో తెనుగుభాష తెలిసినవారు మాత్రమే ఉండుటకవకాశ ముండేది. ఇప్పుడు తెలంగానా ప్రాంతంలో నివసించేవారంతా సభ్యులుగా ఉండునట్లు నియమావళిని మార్చించి, కామ్రేడ్లు దీన్ని జాతీయసంస్థగా చేశారు. ఇప్పుడు దీనిలో మహమ్మదీయులు గూడ చాలమంది చేరుతున్నారు. బ్రిటిషు ఇండియాలో కాంగ్రెసు వలె, ఆంధ్రమహాసభ రైతులు కూలీలు పట్టణ మధ్యతరగతి ప్రజలయొక్క సంస్థగా తయారయింది.

అక్రమశిస్తుల నిలుపుదల

కొలనుపాక, నల్లగొండజిల్లాలోని ఒక జాగీరు గ్రామం. జాగీరుదారు మహమ్మదీయుడు. 6 సం॥ క్రితం ఇక్కడ హరిజనులను మహమ్మదీయులుగా మార్చు విషయంలో చాల పెద్ద సంఘర్షణ జరిగింది. దీనివల్ల హిందూ మహమ్మదీయుల మధ్య ద్వేషం పెరిగింది.

ఈ సంవత్సరం జాగీరుదారు రైతులమీద అక్రమంగా శిస్తును పెంచాడు. మన కామ్రేడ్లు అక్కడ హిందూమహమ్మదీయ రైతులకు మనరాజకీయ నినాదాలను నచ్చజెప్పి, ఐక్యపరచారు. జాగీరుదారు లొంగక తప్పలేదు. సుమారు 3000 అక్రమ శిస్తును రద్దుచేయడమేగాక, రైతుల పట్టాభూములలోని చింత చెట్లు రైతులవని అంగీకరించాడు.

ఖమ్మంమెట్టులోని మరొక జాగీరుదారు సాలీల నుండి అక్రమపన్నును వసూలుచేస్తూ ఉండేవాడు. కామ్రేడ్లు సాలీలనుఐక్యపరచి అపన్ను కట్టకుండా చేశారు. జాగీరుదారు ప్రభుత్వ సహాయంతో ఈ సమ్మెను అణచివేయ ప్రయత్నించాడు. కాని లాభం లేకపోయింది, సాలీలు విజయంపొందారు సుమారు రు 600 అక్రమ పన్నుభారం వారిమీదినుండి తొలిగిపోయింది.

పన్ను నిలుపుదలకు ఆందోళన

ఈ సంవత్సరం వర్షాలు సరిగా లేనందున సంస్థానంలో కొన్నిచోట్ల పైరులు ఎండిపోయినాయి: నల్లగొండజిల్లాలో సూర్యాపేట, భోనగిరి తాలూకాలనుండి, ఆదిలాబాదు జిల్లానుండి, అతరాపు బల్దా జిల్లాలో షర్కి తాలూకానుండి, కరీమునగరు జిల్లాలో సిరిసిల్లా తాలూకానుండి, చాల శిస్తు రెమిషను పిటీషన్లు ఆంధ్రమహాసభ తరపునుండి పంపబడినవి. అతరాపుబల్దా జిల్లాలోని "సరఫ్‌ఖాను" ప్రాంతంనుండి హైదరాబాదు పట్టణంలోని ఆఫీసువద్దకు ఆకలి యాత్రలు కొనిపోబడినవి, ఇంకా ఫలితాలు తెలియలేదు.

సంస్థాన ప్రభుత్వం వ్యవసాయ వస్తువులు సంస్థానం దాటి బయటికి పోకుండ నిషేధించింది. ఆహార దినుసులు బయటికి పోకుండ నిషేధించడం ప్రజలకు లాభదాయకమే గాని, అక్కడి ప్రజల అవసరాలకన్న ఎన్నోరెట్లు ఎక్కువగా పండే వేరుశనగకాయలు ఎగుమతిని నిషేధించడం రైతులకు నష్టం. అందువల్ల హైదరాబాదు సంస్థానంలో దాని ధర తక్కువగాను, బ్రిటిషు ఇండియాలో ఎక్కువగాను వుంది. సూర్యాపేట తాలూకాలో చాల గ్రామాలనుండి వేరుశనగకాయల ఎగుమతి నిషేధాన్ని తొలగించమని అర్జీలు పంపబడినాయి. అటువంటి పిటీషన్లే ఖమ్మంమెట్టు తాలూకాలో పరిహద్దు గ్రామాలనుండి పంపబడినవి. ఆ గ్రామాలనుండి మాత్రం వేరు శనగకాయలు బ్రిటిషు ఇండియాలో అమ్ముకోవడానికి అనుమతి ఇయ్యబడింది.

ఖమ్మంమెట్టు తాలూకాలో లక్ష్మీపురం అనే గ్రామంలో, నీరు చాలక వరిపైరు ఎండిపోయింది. శిస్తు రెమిషను కోసం దరఖాస్తు పంపబడింది. [illegible] 15 రోజులలోగా వచ్చి ఆ భూమిని తనిఖీ చేస్తారు. ఇంతలో పైరును పశువులు మేసి పోయినవి. [illegible] తరువాత వచ్చి పూర్తి పన్ను [illegible] కామ్రేడ్స్ తాలూకాదారుకు (జిల్లాకలెక్టరు) [illegible] చేశారు. శిస్తువసూలు ఆపుచేయబడి, విచారణ [illegible] తున్నది.

వెట్టిచాకిరీ రద్దు

కూలి ఇవ్వకుండా, ప్రభుత్వోద్యోగులు, గ్రామ పెత్తనదార్లు దేశముఖులు, దేశపాండ్యాలు కూలీలచే మూటలు, గడ్డిమోపులు తెప్పించుట మొదలైన వెట్టి చాకిరీ చేయించే అలవాటు ఉంది. ప్రభుత్వం వెట్టిచాకిరీని నిషేధించింది. అయినా జబర్దస్తీతో వెట్టి చేయించడం సాగుతూనే ఉంది ఖమ్మంమెట్టు తాలూకాలో వెట్టికి వ్యతిరేకంగా కామ్రేడ్స్ చేసిన ప్రచార ఫలితంగా, వరద అనే గ్రామంలో కూలీలు వెట్టిచాకిరి మానివేశారు. తన మూటలు మోయలేదని సబ్ ఇన్‌స్పెక్టరు, ఒక కూలిని పట్టుకొని బాదవన్నాడు. అతనికి బుద్ధదిగింది. అప్పుడు మన కామ్రేడ్స్ ఆ ఉద్యోగికి విరుద్ధంగా ఆందోళన చేశారు. అతనికి ట్రాన్స్ఫరు వచ్చింది. అప్పటినుండి మన కామ్రేడ్స్ వెట్టికి వ్యతిరేకంగా తీవ్రప్రచారం సాగించారు. తత్ఫలితంగా ఇప్పుడు ఖమ్మం, మధిర, తాలూకాలలో 15 గ్రామాలలో పూర్తిగా వెట్టిని మాన్పగలిగారు. సూర్యాపేట తాలూకాలో 10 గ్రామాలలో వెట్టిచాకిరి పోయింది. సుమారు 2000 మంది కూలీలకు ఈ బాధ తప్పింది. అక్కడ ఈ కోపంతో వేరే చార్జిలమీద ముగ్గురు కామ్రేడ్స్‌ను అరెస్టు చేశారు.

మార్కెట్టు కూలీల సమ్మెలు

రు 100 విలువగల సామాను తూచినందుకు రు 0-15-0 కూలిని ప్రభుత్వం నిర్ణయించింది. కాని వర్తకులు 0-4-0, 0-6-0 మాత్రమే ఇస్తూవుంటారు. భోనగిరి, సూర్యపేట, ఖమ్మంలో మార్కెట్టు కూలీలు సమ్మెలుచేశారు. భోనగిరి, సూర్యాపేటలలో సమ్మెలు జయంపొందినవి. వర్తకులు 0-15-0 కూలి ఇస్తున్నారు. కాని సూర్యాపేటలో ముగ్గురు కామ్రేడ్స్ అరెస్టు చేయబడిన తరువాత, వర్తకులు ధైర్యం తెచ్చుకొని కూలిని తగ్గించారు. ఖమ్మంమెట్టులో ఈ సమ్మెలో బస్తామోత కూలీలుగూడ కలిశారు. మొత్తం 700 మంది సమ్మెలో పాల్గొన్నారు. కాని సమ్మె సంఘటితరూపంలో నడుపబడకపోవుటచే, డిప్యూటీ కలెక్టరు హామీమీద కార్మికులు సమ్మె చాలించారు. కాని ఇంతవరకూ ప్రయోజనం గలుగలేదు.

భోనగిరిలో మానె మిల్లు కార్మికులు సమ్మెచేసి, 100 కి 50 వంతుల కూలి పెంపుదలను సంపాదించారు.

వ్యవసాయ కూలీల కూలి పెంపుదల

సూర్యాపేట తాలూకాలో క్రొత్తగూడెం అనే గ్రామంలో కామ్రేడ్స్ రైతుల్లో ప్రచారంచేసి, కలుపు కూలి 0-1-0 నుండి మానెడు ధాన్యం (0-4-0)వరకు పెంచారు. చందువట్ల అనే గ్రామంలో ఒక పెద్ద రైతు వద్దనుండి పిచ్చమానికెను తీసివేయించారు.

ఆహార సమస్యా పరిష్కారం

ప్రభుత్వం వ్యవసాయ దినుసులను సంస్థానంనుండి ఎగుమతి చేయకుండా మొదటనే నిషేధించుటచే పండిన ధాన్యమంతా అక్కడే ఉండిపోయింది. అందువల్ల బ్రిటిషు ఇండియాలో అంతగా యిక్కడ ఆహార వస్తువుల కొరత లేదు.

భోనగిరిలో స్థానిక ఆహార పదార్థాల కంట్రోలు ఆఫీసరు గోధుమలు కొనుక్కొనే చీటీలు ప్రభుత్వోద్యోగులకు, ధనికులకు మాత్రమే ఇచ్చారు, జబ్బుగా ఉన్నవారికి, పండుగలకుగూడ ప్రజలకు గోధుమలు దొరకలేదు. మన కామ్రేడ్స్ ఆందోళన చేసి గోధుమలు అందరికీ దొరికేటట్లు చేశారు.

★ ప్రపంచ యుద్ధ సమీక్ష

ఖార్కావ్‌పై తిరిగి ఎర్రజెండా

కామ్రేడ్
తుమ్మల వెంకటరామయ్య

ఫిబ్రవరి 23 మానవచరిత్రలో ఒక మహత్తరదినం. అదిరెడ్ ఆర్మీ జన్మదినం. 25 వ వార్షికోత్సవానికి సూచకంగా విజయపరంపరలను సాధించుతోంది. ఫాసిస్టు శత్రువులనుండి తన మాతృభూమికి విముక్తి కల్గించుటయేగాదు. ప్రపంచ ప్రజలకొక ఆశ, ఉత్సాహం, ధైర్యం కల్గించుతోంది. " చైనా ప్రజల విదే[illegible]గంగ సమితి "కామ్రేడ్ స్టాలిన్‌కూ రెడ్ ఆర్మీకి పంపిన సందేశంలో తెలిపినట్లు రెడ్ ఆర్మీ "విజయాలు మిత్ర దేశాలకు ఆశాపునాదివేసింది." "హిట్లరు సైన్యం అభేద్య మని" భావించి నిరుత్సాహపడిన ప్రపంచానికి ఆత్మ విశ్వాసాన్ని కల్గించింది. ప్రత్యేకంగా భారతదేశానికి గావించిన సహాయాన్ని మరువలేం. కాకాసస్‌లో నాజీ [illegible] ఎదుర్కొని హతమార్చుటద్వారా మన భారతదేశ పశ్చిమ సరిహద్దులను కాపాడింది రెడ్ ఆర్మీ. ఆక్రమిత యూరప్‌లో ప్రజలు [illegible] అనుభవించిన పరతంత్ర[illegible] కాకుండా మనలను కాపాడింది. జర్మనీ ఇండియాపైకి ఉరకకుండా కాళ్లు విరగగొట్టిన రెడ్ ఆర్మీయే. జపాను వాంఛలనుకూడా భగ్నంచేసింది. పశ్చిమాన జర్మన్ సైన్యం అడ్డులేకుండా వస్తున్నప్పుడు తూర్పునుండి తాను వచ్చి తన మిత్రసైన్యంతో చేతులు కలపాలని ఉవ్విళ్ళూరిన జపానుకు చెంపపెట్టు పెట్టింది రెడ్ ఆర్మీ. కాకాసస్‌లో జర్మన్ అపజయం. జపాను అపజయం. మనకు అలా వ్యవధి [illegible]ద్వారా జపాను దండయాత్ర ప్రమాదాన్ని కూడ తొలగించగల అవకాశాన్ని కూడా రెడ్ ఆర్మీ కలుగజేసింది. అట్టి రెడ్ ఆర్మీకి దాని జన్మదిన సందర్భాన, ఇవే మన జోహారులు!

రోస్టావ్, వొరోషిలొవ్ గ్రాడ్ లను ఆక్రమించు కొన్న రెడ్ ఆర్మీ 16 వ తేదిన, ఖార్కావ్‌ను ఆక్రమించుకొంది. యుక్రైన్ ప్రధానగరమూ పారిశ్రామిక నగరమూ మాత్రమేగాదు ఖార్కావ్. ఖార్కావ్ హిట్లరు కట్టుకొన్న రక్షణ శ్రేణిలో ప్రధానమయినది. [illegible] హిట్లరు, స్టాలిన్ గ్రాడ్ వైపుకు, [illegible] సైన్యాలను పంపాడు. ఇదే [illegible]గా ఉపయోగించు కొన్నాడు. 1941 [illegible] మొదలు జర్మన్ పాదాక్రాంతమైన ఖార్కావ్‌పై [illegible] తిరిగి ఆడుతోంది. స్టాలిన్ గ్రాడ్‌లో అప్రతిమాన విజయం; కాకాసస్‌లో నాజీ [illegible]. రోస్టావ్, వొరోషిలొవ్‌గ్రాడ్‌ల పునరాక్రమణ, ఖార్కావ్ దాస్యవిముక్తి. - [illegible] ఒక్కొక్క మెట్టు.

సోవియట్ యుద్ధభూమిలో ఆయా రంగాలలో నేటి పరిస్థితి ఏమిటి?

కాకాసస్‌లో

నోవొరోసిస్క్‌కు కెర్చి జలసంధికి మధ్యనున్న జర్మన్ సైన్యాలపైన రెడ్ ఆర్మీ వొత్తిడి హెచ్చవుతోంది. క్రాస్నడార్‌కు పడమటగా రెడ్ ఆర్మీ విజృంభించుతోంది. క్రాస్నడార్-నోవరోసిస్క్ లకు మధ్య నగానికి పైగా వచ్చింది రెడ్ ఆర్మీ. నోవొరోసిస్క్‌కు ఆగ్నేయభాగంనుండి మరొక సైన్యం జర్మన్లను నొక్కుతోంది.

డొనెట్జు ప్రదేశము

క్రిమటోర్‌స్కాయ (ఇది అర్టిమోవ్‌స్క్ సమీపంలో పశ్చిమోత్తరంగా వుంది.) స్టాలినో, వొరోషిలొవ్‌గ్రాడ్ అనే త్రికోణభాగంలోని జర్మను సైన్యాలను [illegible] గావించి, చిన్నచిన్న ముఠాలుగా విడదీసి, వారిని చుట్టుముట్టి, హతమార్చుతోంది రెడ్ ఆర్మీ. స్టాలినో ఇంకా రెడ్ ఆర్మీ వశం కాలేదు. టాగన్‌రాగ్ ఇంకా పడిపోలేదు. కాని టాగన్‌రాగ్‌కూ రోస్టావ్‌కూ మధ్య రైల్వేలైను తెగగొట్టబడింది. ఇలాగే టాగన్‌రాగ్‌కు ఉత్తరాన వున్న రైల్వేలైను కూడా తెగగొట్టబడింది. ఇంతేగాక, స్టాలినోను ప్రక్కగా దాటి 125 మైళ్ల రెడ్‌ఆర్మీ పురోగమించింది. దాని ఫలితంగా పావ్లోగ్రాడు, క్రాస్నోగ్రాడ్‌లు సోవియటు హస్తగతమైనాయి.

ఖార్కావ్

పావ్లోగ్రాడ్, ఖార్కావ్ - క్రిమియా ముఖ్యరైలు మార్గంలోవుంది. దానిపతనంతో నీపర్ పెట్రోవిస్క్‌కు (ఇచటనే సుప్రసిద్ధ నీపర్ డామ్‌ను "భూదగ్ధవిధానం" అవలంబించి రష్యన్లు జర్మన్లకు చిక్కకుండా నాశనం చేశారు.) ప్రమాదం హెచ్చింది. నీపర్‌పెట్రొవ్‌స్క్‌కు 35 మైళ్లలో రెడ్ ఆర్మీవుంది. ఖార్కావ్‌కు నైరుతిగా 60 మైళ్లలో క్రాస్నోగ్రాడ్ వుంది. ఖార్కావ్ - నీపర్ పెట్రోవ్‌స్క్ రైలు మార్గంలో ఇది వుండటం చేత, నీపర్‌పెట్రొవ్‌స్క్‌కు ప్రమాదాన్ని మరింత హెచ్చింప జేసింది. ఖార్కావ్‌కు ఆగ్నేయంగావున్న పోల్టావ్ అనే రైల్వే జంక్షన్‌పై కూడ సోవియటు సైన్యాలు ముసురుకు వస్తున్నాయి. ఈ దాడి అంతరార్థం, మున్ముందు నీపర్‌పెట్రొవ్‌స్క్ - కీవ్‌ల మధ్య తన రక్షణ శ్రేణిని నిలపదల చిన హిట్లరు యత్నాలను భగ్నం చేయదానికే.

ఓరియల్

ఇలానే ఓరియల్ వైపుకూడ, శత్రువుల ఎదురుదాడులను నాశనం చేసి ముందుకు సాగుతోంది రెడ్ ఆర్మీ.

ఈ విజయ పరంపరల ఫలితమేమిటి? క్యూబాన్ (కాకాసియా) మైదానాలలో 10 జర్మను డివిజన్లు చిక్కుకొన్నాయి. డొనెట్జులో 2½ లక్షలు హతమవ సిద్ధంగా వున్నాయి. మాస్కో రేడియో చెప్పినటుల ఖార్కావ్‌లో జర్మనులు కొద్దిమంది మాత్రమే తప్పించుకు పోగల్గారు.

స్టాలిన్‌గ్రాడ్‌లో 4 నెలల 20 రోజుల మహా పోరాట అనంతరం సోవియట్ సైన్యాలు సాగించిన రెడ్ ఆర్మీ ఎదురుదాడుల తీవ్రత, వేగం యుద్ధ చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగనంతగావుంది. మూడు నెలలలో తీక్షణమైన శీతాకాలంలో, జర్మన్లు 5 నెలల పైగా సంపాదించిన విజయాలన్నీ వమ్ము జేశాయి. రష్యాలోని జర్మనీ సైన్యమంతా చిన్నాభిన్నమౌతోంది. జర్మను సైనిక నాయకులు తాము గావించిన ఘోర దురంతాలకు శిక్ష ననుభవించ సిద్ధంగా వున్నారు. జర్మను ఆఫీసర్లు సైనికులు లక్షలకొలది ఖైదీలు గావడమో, చనిపోవడమో జరుగుతోంది. జర్మను ఆయుధ సంపత్తి సర్వ నాశనమౌతోంది. గోరింగ్, గోబెల్సు, డీట్‌మీర్ మొదలగు జర్మను నాయకుల ప్రేలాపాలు విలాపాలుగా మారిపోతున్నాయి.

తమ పరాజయాలను చూపించి భయపెట్టి జర్మను ప్రజలింకా త్యాగాలు చేయాలని చెబుతున్నారు. గోబెల్సు "రీష్ విషమావస్థలో వుంది. మనం ఏదో చేయాలి; త్వరగా చేయాలి." ఇంతేగాదు. "మానవుని ఊహాతీతంగా రష్యన్ల దాడి మన ఖండంపైకి ఉరుకు లెత్తుతోంది" అని అన్నాడు. ఇలా తమ అపజయాలను ఒప్పుకొనుటేగాదు. తాము సోవియటుపై దండయాత్ర సల్పడాన్ని సమర్థించుకొంటూ, "బోల్షివిక్ భూతాన్ని" జర్మన్ ప్రజలముందు, బ్రిటన్ అమెరికా ఫాసిస్టు అనుకూలరముందు పెడతున్నాడు. గోబెల్సుగొడవ వృథా కావడంలేదు. ఆర్థర్ రాక్, న్యూయార్కు టైమ్సులో వ్రాస్తూ విజయాన్ని సంపాదించిన రష్యా, యూరప్‌కు అధిపత్యం వహించుతుందనీ, దానిని ఆపడానికి అమెరికాకు మరింత సైన్య మవసరమని వ్రాశాడు. మిత్రమండలిలో చీలికలు గల్గింపజేసే జర్మను ప్రచారానికి అనుకూలంగానే కొందరు నోటి దురదకొలదీ వాగే మాట లున్నాయి. రెండవరంగం తెరచి తక్షణం హిట్లరును అధఃపాతాళానికి త్రొక్కివేయవలసిన ఈ సమయంలో ఒకడు యుద్ధానంతర వ్యవస్థనుగూర్చి మాట్లాడతాడు. మరొకడు విమానాశ్రయాలు ముందెలా వుండాలో చెబుతాడు సోవియట్ - పోలిష్ సరిహద్దులనుగురించి తర్కిస్తాడు. ఈ వినాశనకరమైన వదాయే ఆఫ్రికాలో సత్వర విజయాలకు దారితీయుట లేదు.

ఆఫ్రికాలో

సోవియటు ఎదురుదాడుల ఫలితంగా హిట్లరుమళ్ళా వేసవిలో సైన్యం దాడితీసే అవకాశం పూర్తిగా భగ్నమయింది 1943 లో యుక్రైను సరిహద్దులనుండి జర్మను దోపిడీగాండ్రను తరిమివేసి, మధ్య ఉత్తర రంగాలలో దాడి ప్రారంభించి, ఉత్తర రష్యాను బాల్టిక్ దేశాలను, మైలో రష్యాను, జర్మన్లనుండి లాగుకొనే అవకాశం కల్పించుతోంది. ఇలాంటి సమయంలో ఆఫ్రికాలో జరుగుతున్న దేమిటి? ట్యునీషియా విజయానంతరం యూరప్‌పై దాడిచేస్తామని రూజ్‌వెల్టు అన్నాడు కాని చర్చిల్ యింకా 9 నెలలున్నా యంటాడు. యు-బోటు-యుద్ధం ముందు ముగిస్తే గాని లాభం లేదంటాడు. లావల్‌బోటిగాళ్ళు ప్రపంచం మీద ఎక్కడా వుండాలని మాయభిప్రాయం కాదంటూనే, రూజ్‌వెల్టు, విచీ అనుకూలురైనవారిని తన పభుత్వంలో పెట్టుకున్న జనరల్ జీరోను సమర్థిస్తాడు. ఇటీవల ఆఫ్రికాలో అమెరికన్ సైన్యాలు దెబ్బ తిన్నాయంటే కారణంఏమిటి? స్వాతంత్ర్య ప్రజలైన సోవియటుప్రజలు గావించే పోరాటానికి, ఆఫ్రికా ఇండియాల లాంటి బానిస ప్రజలను విముక్తిగావించకుండా హాలిఫాక్సు, సైమను, అమెరీలవంటి ఫాసిస్టు అనుకూలురను గల్గిన బ్రిటిషు, అమెరికన్‌ల పోరాటానికి, తేడా చెప్పనక్కర్లేదు. అది ఆఫ్రికాలో కన్పడుతూనేవుంది మహాప్రవాహంలా పోతున్న సోవియటు విజయాలను, నత్తగుల్లలా నడిచే ఆఫ్రికా విజయాలను ఎలా పోల్చడం?

న్యూయార్కులోని డైలీమైల్, రష్యన్లలాగానే అమెరికనులు తమ చెమట తమ రక్తం ధారబోసి, సమానమైన గౌరవాన్ని పొందాలని ఉద్బోధించుతుంది. బ్రిటన్ అమెరికాలు, సోవియటు కన్న రెండవ రకంగా పనిచేస్తున్నాయని వాపోతున్నది. పైగా, ఈ విజయాలకు కారణమైన సోవియటు విధానాన్ని హర్షించక, "మిలిటరీ విజయాలకు సంతసించినా, రష్యన్ రాజకీయ విధానం యెడల అలాంటి అభిమానం లేదు" అని జన గుండెదిగులు బయటపెడుతోంది.

బ్రిటిష్ ఎనిమిదవ ఆర్మీని, అమెరికన్ సైన్యాలను కలవకుండా గండి కొట్టాలని ప్రయత్నించిన రోమెల్ దాడిలో, అమెరికన్‌లు తిన్నదెబ్బను కొద్దిపాటిదని తీసి పారవేయ వీలులేదు. టైమ్సు ఇలావ్రాస్తోంది. "ఇక కాల విలంబనం తప్పదని తోస్తోంది"

సోవియట్‌రష్యా ఒంటరిగా తన కర్తవ్యాన్ని తాను నెరవేరుస్తున్నది. సోవియట్ విజయాలకు ఉప్పొంగి ఆక్రమితప్రజల తిరుగుబాట్లు హెచ్చుతున్నాయి యుగోస్లోవియాలోని గెరిల్లాలకు నాయకత్వం వహించిన బూర్జువా నాయకుడు జనరల్ మైకేల్‌విచ్ నటివారలు ద్రోహం చేసినా వారికి ఉగినశిక్ష గెరిల్లాలుచెప్పకపోరు. అలస్యంమాని, ఆఫ్రికా ప్రజలకు స్వాతంత్ర్యం ఇచ్చి, ఫాసిస్టు అనుకూలురను తొలగించి, తక్షణం రెండవ రంగం ప్రారంభించడం మిత్రరాజ్యాల కర్తవ్యం.

ప్రాచ్య దేశంలో

సోవియటు రష్యాకు, బ్రిటిష్ అమెరికాలకుగల భేదం ఒక్క యూరప్ రంగంలోనేగాదు. ప్రాచ్య రంగంలో కూడ కన్పడుతోంది. నీపర్‌డాం లాంటి, 8 ఏండ్లు కష్టపడి నిర్మించిన దానిని అవసరమైతే సోవియటు రష్యానాశనం గావించింది. కాని వీరో? కర్నల్‌నాక్సు ఏమని చెప్పాడో చూడండి. "డచ్ ఈస్ట్ ఇండీస్‌లో కొన్నిటిని (బోర్నియాలోని నూనెగనులను) నాశనం చేయనిమాట నిజమే. జపాను వీటిని నిస్సందేహంగా ఉపయోగించు కొంటోంది." ఇలాంటి వర్గ స్వార్థమే సత్వర విజయాలకు ప్రతి బంధకంగా నిలుస్తోంది.

ట్యునీషియా అయాక, రెండోరంగం. రెండోరంగంతో హిట్లరు ఓడాక జపాను, అంటూ లెక్కలు చెబుతున్నారు. ఈ వైఖరినే మదాం జంగ్-కై-షేక్ అమెరికాలో ఖండించింది. "జర్మనీకంటె కూడా, ఎక్కువ సాధన సంపత్తులను (రిసోర్సెస్) జపాను నేడు కల్గియుంది. వాటిని అలాగే వుంచితే జపాను బలపడుతుంది."

జర్మనీ అపజయాలు, జపానుప్రమాదాన్ని నిర్లక్ష్య పరచరాదు, అందుకనే, మదాం జంగ్ - కే - షేక్ మరిన్ని ఆయుధాలను పంపమని అమెరికాను అర్థించుతోంది. "రష్యాయుద్ధంలో తగుల్కొనక పూర్వం మాకు బాగా సాయం చేసింది. ముఖ్యంగా విమాన సాయం చేసింది" అనికూడా అమెరికాకు దానిపాత వైఖరిని జ్ఞప్తిచేసింది.

జపాను, చైనాను తుదముట్టించాలని మరో ప్రయత్నం చేస్తున్నట్లు తోస్తుంది ఉత్తర, మధ్య, దక్షిణ చైనాలలో తీవ్రపోరాటాలు జరుగుతున్నాయి. ఫూకీన్, కియాంగ్సీ, క్వాంటుంగ్ రాష్ట్రాలలో జపాను దాడి ప్రారంభమయింది. కియాంగ్సుకు ఉత్తరంగా తీవ్ర పోరాటాలు జరుగుతున్నటుల వార్త బర్మా సరిహద్దున వున్న పశ్చిమ యూనాన్‌లో ప్రవేశించడానికి సాల్వీన్ నదిని దాటడానికి రెండు విఫల ప్రయత్నాలు జపాను జరిపింది.

బర్మాపై తిరుగు దాడి

చైనాకు సత్వర ఆయుధ సహాయమేగాక, బర్మా రోడ్డు ఆక్రమించుకొవాలి అప్పుడే చైనాకు కొంత సహాయం చేసినట్లవుతుంది

బ్రిటిషు సైన్యాలు, అరకాన్ ప్రదేశం, మాంగడా, బుదిడాంగ్‌లను ఆక్రమించినపుడు ఇదే బర్మాపై దండయాత్ర అంటూ కొందరపోహ గల్గించారు. బర్మాపై దాడికి వీటిని హస్తగతం చేసికోవడం అవసరమే. కాని, జపాన్ ముఖ్య సైన్యాలన్నీ చిండ్విన్ నది అవతల వున్నాయి. ఇండియా సరిహద్దుకు, చిండ్విన్ నదికి మధ్యనున్న ప్రదేశం అంతా ఎవరికీ చెందని ప్రదేశం (No Man's land) అని చెప్పవచ్చు. దానిలో ఉన్నదల్లా జపాను తయారుచేసిన పంచమాంగదళ సైన్యమే. ఈ సైన్యాన్నే బ్రిటిషు సైన్యాలు ఓడించాయి. అందుచే ఇక్కడ జపాను సైన్యాలు ఓడిపోయాయనిగాని, వెనుదగ్గాయనిగాని అనుకోడం తప్పు. కాబట్టి చిండ్విన్ నదీ, అరకాన్ యామాలనే, బర్మా సరిహద్దులుగా భావించాలి. మిత్రమండలి సైన్యాలు ఈ హద్దులను దాటినపుడే బర్మాపై దండయాత్ర సాగిందని చెప్పాలి. అనాడే చైనా ప్రజలకు నిజమైన సహాయం లభించుతుంది.

బర్మాపై దాడికి ఒక్క మిలిటరీ సంభారాలమే చాలదు. నిజం చెప్పాలంటే బర్మాపై దాడికి ఇండియా రాజకీయంగా సిద్ధంగా లేదు.

మృత్యుశయ్యపైనున్న గాంధిజీని తదితర కాంగ్రెస్ నాయకులను విడుదల చేసి ప్రతిష్టంభన తొలగించిన నాడే, జాతీయ ప్రభుత్వ మేర్పరచిననాడే, బర్మాపై దండయాత్ర నిక్కువ మనకోవాలి జాతీయ ప్రభుత్వ మొక్కటే, దేశ భక్తి పూరితులైన నిర్భయ యువకులను యుద్ధ రంగంలోకి ఉరికించి, ప్రాచ్యఖండంలోని జపాను కిరాతకులను తుడిచివేయగలదు - 22-2-43.

Published by Katragadda Rajagopala Rao, and Printed by The Popular Printers, Governorpet - Bezwada.

END OF ISSUE